www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

ఆదివారం 28 సెప్టెంబర్ 2025

సంగారెడ్డి సంచిక :32 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-


## చిన్న కార్ల కోసం ఉద్గారాల విడుదలలో నిబంధనలను సడలించే యోచనలో ప్రభుత్వం

చిన్న కార్లకు సంబంధించి ప్రభుత్వం కఠినమైన ఇంధన సామర్థ్య నిబంధనలను తీసుకురా నుంది. ఈ మేరకు నిబంధనల ముసాయిదా విడుదల చేసింది. ప్రస్తుత కార్పొరేట్ సగటు ఇంధన సామర్థ్య నిబంధనల ప్రకారం, అనుమతించదగిన కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాల పరిమాణం వాహన బరువుతో ముడిపడి ఉంది. 3,500 కిలోల కంటే తక్కువ బరువున్న అన్ని ప్రయాణీకుల కార్లకు ఇది వర్తిస్తుంది. దీన్ని 909 కిలోలు అంతకంటే తక్కువ బరువున్న, నాలుగు మీటర్ల కంటే తక్కువ పొడవున్న పెట్రోల్ కార్లకు సవరించేలా బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ



## డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రాభివృద్ధి

- ఒడిశాలో ప్రధాని మోదీ
- 60,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు
- ఇక్కడి ప్రజలకు 50 వేల పక్కా ఇళ్లను అందించాం
- గిరిజన సమాజంలో వెనుకబడిన వారికి కూడా మేము ప్రత్యేక సహాయం అందిస్తున్నాం
- ఏ దేశమైనా ఆర్థికంగా సాధికారత సాధించాలంటే నౌకా నిర్మాణంపై దృష్టి సారించాలి
- డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది’



## చట్టం ప్రకారమే బీసీ రిజర్వేషన్లపై ముందుకెళ్లాలి

- తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు సూచన
- బీసీ రిజర్వేషన్ల జీవోపై దాఖలైన పిటిషన్‌పై విచారణ
- రిజర్వేషన్ల జీవోను కొట్టివేయాలని మాధవరెడ్డి పిటిషన్ వేసిన విషయం తెలిసిందే
- బీసీల రిజర్వేషన్ల జీవో గెజిట్ కాకపోవచ్చని హైకోర్టుకు తెలిపిన ఏజీ సుదర్శన్‌రెడ్డి.

## భారీ సంఖ్యలో ఐపీఎస్ అధికారుల బదిలీ

- సీనియర్లతో సహా 23 మంది ఐపీఎస్‌ల బదిలీలు
- రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలో ప్రభుత్వం ఒక పెను మార్పునకు శ్రీకారం
- రాష్ట్రంలో అత్యంత కీలకమైన పోలీస్ వ్యవస్థతో సహా ముఖ్య విభాగాలకు చెందిన 23 మంది ఐపీఎస్ అధికారులను తక్షణమే బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- ఈ మార్పుతో రాష్ట్ర హోంశాఖ, పౌర సరఫరాల శాఖ, ఆర్టీసీ వంటి ప్రధాన శాఖల్లో కొత్త సారథులు
- ఈ బదిలీల పరంపరలో అత్యంత కీలకమైన నియామకం



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలో ప్రభుత్వం ఒక పెను మార్పునకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో అత్యంత కీలకమైన పోలీస్ వ్యవస్థతో సహా ముఖ్య విభాగాలకు చెందిన 23 మంది ఐపీఎస్ అధికారులను తక్షణమే బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మార్పుతో రాష్ట్ర హోంశాఖ, పౌర సరఫరాల శాఖ, ఆర్టీసీ వంటి ప్రధాన శాఖల్లో కొత్త సారథులు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ బదిలీల పరంపరలో అత్యంత కీలకమైన నియామకం, మీడియా వర్గాలతోపాటు, ప్రజల దృష్టిని ఆకర్షించింది. అదే హైదరాబాద్ నగర పోలీస్ - మిగతా3లో

## ఇండియాలో స్వదేశీ 4జీ సేవలు

- బీఎస్ఎన్ఎల్ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్వదేశీ 4జీ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చింది
- పూర్తి భారతీయ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ ‘భారత్ టెలికాం స్టాక్’ నెట్‌వర్క్‌ను జాతికి అంకితం చేశారు
- ఈ చారిత్రాత్మక ఘట్టం ద్వారా టెలికాం రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం దిశగా దేశం ఒక కీలక మైలురాయిని అధిగమించింది.




## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ షెడ్యూల్ విడుదల

- అనర్హత పిటిషన్లపై సోమవారం నుంచి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ
- 12 గంటలకు కాలె యాదయ్య, ఒంటిగంటకు మహిపాల్‌రెడ్డి, మధ్యాహ్నం 3 గంటలకు బండ్ల కృష్ణమోహన్ విచారణకు హాజరుకానున్నారు
- అక్టోబర్ 1న మరోసారి విచారణ కొనసాగనుంది.

హైదరాబాద్

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ షెడ్యూల్ విడుదలైంది. సోమవారం నుంచి అనర్హత పిటిషన్లపై విచారణ ప్రారంభం కానుంది. అనర్హత పిటిషన్లపై ఎల్లుండి నుంచి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ చేయనున్నారు. ఎల్లుండి ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను విచారించనునున్నారు. 12 గంటలకు కాలె యాదయ్య, ఒంటిగంటకు మహిపాల్‌రెడ్డి, మధ్యాహ్నం - మిగతా3లో





## దేశంలో చొరబడేందుకు ఉగ్రవాదులు కాచుకుకూర్చున్నరు

- బీఎస్ఎఫ్ ఐజీ అశోక్ యాదవ్
- తాజాగా నియంత్రణ రేఖ వెంబడి లాంచ్ ప్యాడ్స్ దగ్గర ఉగ్రమూకలు కాపు కాస్తున్నాయి
- ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారు
- చొరబాటుయత్నాలను భగ్నం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం

## ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటుకి దెబ్బ తగులుతోంది



- ఓటు చోరీపై మహేష్ గౌడ్ సంచలన ఆరోపణలు
- ఓటు చోరీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలి
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్
- దేశంలో 80 శాతం మంది ప్రజలు ఓటు చోరీ జరిగిందని నమ్ముతున్నారు
- ఓటు చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నాం



## ఆ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లే..

- ప్రచారంలో జోరు పెంచిన నటుడు విజయ్
- 2026 అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే, డీఎంకే మధ్యే పోటీ
- ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వనన్న విజయ్
- అవకాశవాద ఒప్పందాలతో తమిళనాడుకు ద్రోహం చేయనని వ్యాఖ్య
- బీజేపీతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పొత్తు ఉండదని స్పష్టీకరణ

## రాజ్యసభకు కేజ్రీవాల్?

- పంజాబ్ నుంచి రాజ్యసభకు పోటీలో ఉంటారని మళ్లీ ఊహాగానాలు
- ఆప్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉండి, ఇటీవలి ఉప ఎన్నికలో లుథియానా వెస్ట్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో గెలుపొందిన అరోరా స్థానంలో కేజ్రీవాల్ పోటీలో ఉంటారన్న చర్చ
- రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో ఈ అంశం తెరపైకి



## నైపుణ్యంపై యువత ఫోకస్ పెట్టాలి

- తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి యువతకు నైపుణ్యాన్ని అందించాలని తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది
- నైపుణ్యం లేకపోతే సర్టిఫికెట్లు ఎందుకూ ఉపయోగపడవు
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతాం
- సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దు: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్

యువతకు నైపుణ్యం అందించాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ పునర్ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు రేవంత్ రెడ్డి. మల్లెపల్లిలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభోత్సవం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి రాష్ట్రంలో మొట్టమొదట 1956లో ఐటీఐలను ప్రారంభించారని గుర్తుచేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాన్ని అందించాలన్న ఆలోచన గత ప్రభుత్వాలు చేయలేదని చెప్పుకొచ్చారు. కోర్సులను అప్‌గ్రేడ్ చేయకపోవడంతో కాలక్రమేనా - మిగతా3లో

# మినుములు గోపాల్ పాత్రుడు పాత్రుడు గన్నేరిపుట్టు నుంచి ఢిల్లీ వరకు యువ భారత్ కమిటీలోఅడుగుపెట్టిన గోపాల పాత్రుడుపార్టీలో విశ్వాసం, కృషి ఫలితం

యువ భారత్ సెలక్షన్ కమిటీ సభ్యునిగా మినుముల గోపాల పాత్రుడు

**సామాన్యుడి అస్త్రం పాడేరు :** అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన యువ నాయకుడు మినుముల గోపాల పాత్రుడు కేంద్ర యువజన సేవలు, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేరా యువ భారత్ (మై భారత్.) జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యునిగా నియమితులయ్యారు. ఈ నియామకానికి సంబంధించిన ఉత్తర్వులను సంస్థ సీఈఓ శనివారం అధికారికంగా జారీ చేశారు. హుకుంపేట మండలం, మఠంగన్నేరు పుట్టు గ్రామానికి చెందిన గోపాల పాత్రుడు, విద్యార్థి దశ నుంచే ప్రజా సేవలో చురుకైన పాత్ర పోషించారు. ఆయన 10 సంవత్సరాల పాటు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ.) రాష్ట్ర నాయకుడిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఫుల్ టైమర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కృషిచేశారు. పార్టీ పట్ల ఆయనకున్న కట్టుబాటు, కృషిని గుర్తించి, అధిష్ఠానం ఈ విశిష్టమైన పదవిని కల్పించడం గమనార్హం. ఈ సందర్భంగా గోపాల పాత్రుడు మాట్లాడుతూ, "జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించే ఈ సెలక్షన్ కమిటీలో అవకాశం రావడం గర్వకారణం. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల సాధనలో యువతను స్ఫూర్తి పరచడం, గ్రామీణ ప్రాంతాలకు కేంద్ర పథకాలను చేరవేయడం, దేశభక్తి%-%క్రీడా ఉత్సాహాలను ఆలవోకంగా యువజన సంఘాలతో విస్తరించడం కోసం కృషి చేస్తాను" అని తెలిపారు. ఆయనపై పెట్టిన నమ్మకానికి అనుగుణంగా ప్రతిష్టాత్మకంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ నియామకానికి సంబంధించి ఆయన రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి, మాజీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరరావు, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, ఆయన కుటుంబ సభ్యులు గోపాల పాత్రునికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మేరా యువ భారత్ కమిటీకి సభ్యుడైన హుకుంపేట యువకుడుగౌరవనీయ



నియామకం కేంద్ర యువజన సేవల కమిటీలో గోపాల పాత్రుడుఅల్లూరి జిల్లా నాయకుడికి కేంద్ర బాధ్యత మినుముల పాత్రునికి విశిష్ట గుర్తింపు ఈ నియామకంతో గోపాల పాత్రుని గ్రామ ప్రజలు, అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# గిరిజన భూములకు ప్రత్యామ్నాయ భూములు ఇవ్వాల్సిందే

## భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**సామాన్యుడి అస్త్రం పాడేరు :** పోల వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు, గిరిజనులకు ప్రత్యామ్నాయ భూములివ్వాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. శనివారం కలెక్టరేట్ నుండి రంపచోడవరం, చింతూరు డివిజన్ అధికారులు, తాహశీల్దారులు, పోలవరం పరిపాలనాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిరు. రైతులకు ప్రత్యామ్నాయ భూములు సేకరణ, పునరావాసం, పునరేర్పాట్లుపై సమీక్షించారు. నేటికీ చేపట్టిన పనులపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. సమస్యలు ఏమైనా ఉత్పన్నం అయితే పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పునరావాస కాలనీలకు ప్రజలను తరలించడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. పునరావాస కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. రైతులకు వ్యవసాయం చేయడానికి అనువుగా ఉన్న భూములను సమీకరించాలని చెప్పారు. పునరావాస కాలనీలకు దూరంగా రైతులకు భూములు కేటాయిస్తే ప్రయోజనం ఉండదని, గ్రామాలకు రెండు మూడు కిలోమీటర్ల దూరం వ్యవసాయానికి భూములను కేటాయించాలని సూచించారు. ప్రతీ వారానికి పనిలో పురోగతి కావాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు అనువుగా ఉన్న భూములు మాత్రమే గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో పోలవరం పరిపాలనాధికారి వి. అభిషేక్, రంపచోడవరం ఐటిడిఎ పిఓ బచ్చు స్మరణ్ రాజ్, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, చింతూరు పి ఓ అపూర్వ భరత్, ప్రత్యేక ఉప కలెక్టర్ అంబేద్కర్, చింతూరు, రంపచోడవరం డివిజన్ల పరిధిలో పలువురు తాహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంటలో బీజేపీ నేత కోలకాని రాజు అసత్య ప్రచారం కాంగ్రెస్ ఖండన

**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్ :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లి గ్రామంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కోలకాని రాజు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుండి వచ్చిన సీసీ రోడ్డు, డ్రైనేజీ పనుల నిధులను తానే తెచ్చానని అసత్య ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మూడో వార్డు మాజీ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ మాట్లాడుతూ మూడో వార్డుకు వచ్చిన నిధులు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రణవ్ బాబు సహకారంతో మంజూరయ్యాయి. కోలకాని రాజుకు ఎలాంటి సంబంధం లేదు. ఫేస్‌బుక్, వాట్సాప్‌లో అసత్య ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు" అని అన్నారు. అలాగే ధైర్యం ఉంటే కేంద్ర మంత్రి బండి సంజయ్ నుంచి నిధులు తెప్పించాలి. లేకపోతే అసత్య ప్రచారాలు వెంటనే నిలిపివేయాలి. లేకుంటే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, మూడో వార్డు మాజీ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మూడో వార్డు సభ్యులు బోవనగిరి ప్రశాంత్, రెండ్ల



సుమంత్, ఎడ్ల మహేందర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# డిఎల్ఎస్ఏ)అధ్యక్షుడు మరియు సీనియర్ న్యాయమూర్తి విక్రమ్ శనివారం జనగామలో మత్తుపదార్థాల వ్యసన నివారణ మరియు పునరావాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది

**సామాన్యుడి అస్త్రం జనగామ :** మత్తుపదార్థాల వ్యసన నివారణ మరియు పునరావాస కార్యక్రమాలపై అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన (డీఏడబ్ల్యూఎన్ (డ్రగ్ అబ్యూస్ వెల్నెస్ నెట్వర్క్)కార్యక్రమం భాగంగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ(డి ఎల్ఎస్ఏ)అధ్యక్షుడు మరియు సీనియర్ న్యాయమూర్తి విక్రమ్ శనివారం జనగామ లోని మత్తుపదార్థాల విముక్తి కేంద్రాన్ని సందర్శించారు ఈ సందర్శనలో న్యాయమూర్తి కేంద్రంలో ఉన్న రిజిస్టర్లు, సంబంధిత అధికారిక పత్రాలు, ఇతర నమోదు పుస్తకాలను పరిశీలించారు. అలాగే కేంద్రం యొక్క పనితీరు, సిబ్బంది విధి నిర్వహణ, మరియు నిత్యకార్యాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు డీఏడబ్ల్యూఎన్ కార్యక్రమాలపై అవగాహన కల్పించడమే ఈ సందర్శన యొక్క ప్రధాన ఉద్దేశ్యంగా న్యాయమూర్తి పేర్కొన్నారు. మత్తుపదార్థాల దుర్వినియోగాన్ని తగ్గించేందుకు, న్యాయ సహాయం, ఎన్.జి.ఓలు, వైద్య నిపుణులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు ఈ సందర్శనలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలకృష్ణ , డాక్టర్ లిఖితా రాణి (మానసిక నిపుణురాలు) మరియు ఇతర సిబ్బందితో సమావేశమయ్యారు. రోగుల సంరక్షణ, మానసిక ఆరోగ్యం, మరియు పునరావాస కేంద్రాల పనితీరు గురించి చర్చలు సాగించాయి. కేంద్ర నిర్వాహకులు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలకృష్ణ డీఎల్ఎస్ఏ చైర్మన్ విక్రమ్ కి మరియు ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు




## పుణ్యక్షేత్ర దర్శిని టూరిజం ప్రారంభం

**సామాన్యుడి అస్త్రం కొత్తపేట :** కోనసీమ జిల్లాలో టెంపుల్ సర్క్యూట్ టూరిజం కార్యక్రమంలో భాగంగా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రత్యేకంగా "కోనసీమ జిల్లా పుణ్యక్షేత్ర దర్శిని" ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల 28వ తేదీ ఆదివారం రావులపాలెం డిపో నుండి ప్రారంభమవుతుంది. ఈ ప్యాకేజ్ స్కీమ్ కింద నిర్వహించే పర్యటన ద్వారా భక్తులు, పర్యాటకులు జిల్లాలోని ఎనిమిది ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను దర్శించుకునే అవకాశం లభిస్తుంది. ప్రతి ఆదివారం ఉదయం 6:00 గంటలకు రావులపాలెం మరియు వాడపల్లి నుండి అల్ట్రా-డీలక్స్ బస్సులు బయలుదేరుతాయి. పర్యటనలోని పుణ్యక్షేత్రాలు: 1. వాడపల్లి వేంకటేశ్వర స్వామి దర్శనం 2. ర్యాలీ జగన్మోహన కేశవ స్వామి క్షేత్రం దర్శనం 3. కుండలేశ్వరం కుండలేశ్వర స్వామి దర్శనం 4. మురమళ్ళ వీరేశ్వర స్వామి పుణ్యక్షేత్రం 5. ముక్తేశ్వరం క్షణ ముక్తేశ్వర స్వామి ఆలయ దర్శనం 6. అయినవిల్లి వినాయకుడు (స్వయంభూ) పుణ్యక్షేత్రం 7. వానపల్లి పల్లాలమ్మ తల్లి ఆలయ దర్శనం 8. పలివెల ఉమా కొప్పులింగేశ్వర స్వామి దర్శనం పర్యాటకులు సాయంత్రం 6:00 గంటలకు రావులపాలెం తిరిగి చేరతారు. బస్సు టికెట్ ధర: ఒక్క వ్యక్తికి ?460/- మాత్రమే. రావు: 73829 12398 టి.చి.వి.బి.: 73829 12400 ఈ పుణ్యక్షేత్ర దర్శిని కార్యక్రమం కోనసీమ జిల్లా ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంపదను భక్తులు, పర్యాటకులకు చేరవేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడింది.

## అరకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** ఆదివారంఉదయం 10 గంటలకు అరకు వ్యాలీ మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమాన్ని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. వైసీపీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా అరకు ఎంపీ గుమ్మ తనుజరాణి పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ అరకు నియోజకవర్గానికిగాను జిల్లా బాడీ అనుబంధ విభాగాల ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, యాక్టివిటీ సభ్యులు, పార్టీ కార్యవర్గ సభ్యులు, విభాగాల అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరి రూపంలో దుర్గా మాతను దర్శించుకున్న

ఏ ఏం సి చైర్మన్ బుర్ర రాములు గౌడ్



**సామాన్యుడి అస్త్రం పెగడపల్లి :** శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి రూపంలో నచర్ల శ్రీ సీతా రామ చంద్ర స్వామి ఆలయం లో కొలువు దీరిన దుర్గా మాతను దర్శించుకున్న పెగడపల్లి ఎ ఏం సి చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మరియు ఆలయ కమిటీ చైర్మన్ బండి వెంకన్న లలిత అంటే లావణ్యం త్రిపుర సుందరి అంటే ఆనందం కలిగించేది అని అర్థం. ఆత్మ, మనసు, శరీరం అనేవి మూడు పురాలు. ఈ త్రిపురాల్లో ఉండే రాక్షసత్వాన్ని తొలగించి అమ్మ తన సౌందర్యాన్ని నింపి త్రిపుర సుందరి దేవిగా విలసిల్లింది. లలితా దేవి నెలవంకను కిరీటంగా ధరించి, పై రెండు చేతుల్లో పాశం, అంకుశం కింది రెండు చేతుల్లో చరక బిందు మరియు ఐదు పూల బాణాల్లో ధరించి ఉంటుంది. ఈ కార్యక్రమంలో కోశాధికారి రంగు ప్రభాకర్ గౌడ్ మరియు భక్తులు కేశ రమేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమమే మా లక్ష్యం టిడిపి కేంద్ర కార్యాలయం లో వినతులు స్వీకారిస్తున్న రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



**సామాన్యుడి అస్త్రం పాడేరు :** ఈ రోజు శనివారం రాష్ట్ర రాజధాని విజయవాడలో మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రజలు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను ప్రజలు ఇచిన వినతులను మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్‌బి కిడారి శ్రావణ్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జి.సి.సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల కష్టాలు కోరికలు నెరవేర్చడం టిడిపి ప్రభుత్వం భాద్యత అని ప్రజలు వివిధ సమస్యలపై వినతులు చేసి ఉన్నారానీ సంభందిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని కూటమి ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరుగుతుంది అని దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం పార్టీ కేంద్ర కార్యాలయంలోనే గ్రీవెన్స్ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సమస్య పరిష్కారానికి ఆయా శాఖల దృష్టికి ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలను పంపిస్తున్నామని ఎప్పుడు ప్రజా సమస్యలపైనే తెలుగుదేశం పార్టీ దృష్టి పెడుతుందని అది ఒక్క విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబుకే సాధ్యమని ప్రజా సమస్యలు పరిష్కారానికి వేదికగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఉంటుందని ఏ సమస్య ఉన్న నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తో కలిసే అవకాశం ఉంటుందని టిడిపి అనేది ప్రజల పార్టీ అని రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు మాజీ మంత్రివర్యులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ , ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ రద్దు చేయాలి





**సామాన్యుడి అస్త్రం హుకుంపేట** హుకుంపేటలో గర్జనఏజెన్సీని కార్పొరేట్లకు అమ్మొద్దు అల్లూరి జిల్లాలో ఆదివాసుల హెచ్చరిక అరణ్య మహా గర్జన సభ ఆదివాసుల ఉధృత గళంఅల్లూరి సీతారామ రాజు జిల్లా అనంతగిరి, హుకుంపేట మండలాల్లో శనివారం నిర్వహించిన లి“అరణ్య మహా గర్జన మహాసభ”లిలో వేలాది సంఖ్యలో ఆదివాసులు, ప్రజా ప్రతినిధులు, గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు. భూర్జామజ్జి వలసల వద్ద ప్రతిపాదిత హైడ్రోపవర్ ప్రాజెక్ట్‌పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ గళమెత్తిన ఆదివాసులు, జీవో నెంబర్లు 51 మరియు 123లను తక్షణమే రద్దు చేయాలని బహిరంగంగా డిమాండ్ చేశారు.కార్పొరేట్లకు ఏజెన్సీని అమ్మొద్దు ఉద్యమకారుల హెచ్చరికప్రభుత్వం పెద్ద ఎత్తున కార్పొరేట్ సంస్థలకు అడవులు, వలసలు, నదులను అప్పగించే ప్రయత్నం చేస్తోందని గిరిజన నాయకులు ఈ సభలో ఆరోపించారు. “మా అడవులు, మా నీరు, మా వలస భూములు ఇవి మాకే చెందుట, ఎప్పటికీ అమ్ముకోం, వదులుకోం” అని ఆందోళనకారులు గట్టిగా నినదించారు. శతాబ్దాలుగా మనుగడ సాగిస్తున్న గిరిజన జీవన విధానాన్ని నాశనం చేస్తూ ప్రాజెక్టుల పేరుతో జల సమాధి చేయడం అసహ్యం అవుతుందని వారు హెచ్చరించారు.గిరిజనుల ఐక్య స్ఫూర్తిసభ అధ్యక్షతను కృష్ణారావు నిర్వహించగా, ముఖ్య అతిథి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ఈ సందర్భంలో మాట్లాడుతూ, “ప్రభుత్వం ప్రాంతీయ ప్రజాభిప్రాయం తీసుకోకుండా, లాభదోపాయంగా ఈజీలు (జీవోలు) ఇచ్చిన తీరు హేయమైనది. ప్రజల హక్కుల కోసం చివరి వరకు పోరాడతాము” అని హామీ ఇచ్చారు.తదుపరి పరచిన ప్రసంగాల్లో జడ్పీటీసీ డి. గంగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస, గిరిజన సంఘ నాయకులు కిల్లో సురేంద్ర, పి. బాలదేవ్, జై భారత్ నేషనల్ పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు బి. చంటి బాబు, ఆదివాసీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలోని సోమేల స్వామి, హైడ్రో ప్రాజెక్ట్ వ్యతిరేక కన్వీనర్ మజ్జి సురేష్తో పాటు పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.మహిళల స్ఫూర్తిదాయక పాల్గొనికసభలో ప్రాధాన్య క్షణాలను వీర మహిళలు ఆకట్టుకున్నారు. వనరుల కోసం తమ బిడ్డల భవిష్యత్తును రక్షించాలన్న సంకల్పంతో ముందుకు వచ్చి నినదించటం సభలో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. అనంతగిరి, హుకుంపేట మండలాలలోని వివిధ పంచాయతీల నుంచి శ్రామికులు, రైతులు, యువత కూడా మహా సమూహంగా హాజరయ్యారు.ఏకస్వర డిమాండ్సమావేశమంతా ఒకే డిమాండ్ చుట్టూ తిరిగింది “హైడ్రోపవర్ ప్రాజెక్ట్ రద్దు చేయాలిజీవోలు వెనక్కి తీసుకోవాలి”. ఈ గర్జనతో మొత్తం ప్రాంతం మార్మోగింది. అరణ్య మహా గర్జన సభ, గిరిజనుల ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.ఈ మహా గర్జనలో ఆదివాసి గిరిజనులతో పాటు ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షులు చట్టు మోహన్ వారితోపాటు అనంతగిరి మండలం ఏపీఎస్. లీడర్ సోమేల స్వామి గుగుడు యూత్ నాయకులు, అనంతగిరి మండల వాసులు హుకుంపేట మండల ఆదివాసులు భారీగా తరలివచ్చి విజయం విజయవంతం చేశారు.

# చొచ్చుకెళ్లిన నాయకుడు - చొక్కా పట్టి ఈడ్చుకొచ్చిన పోలీసులు..

షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయం ముందు ఉద్రిక్తత

కార్యాలయంలోకి చొచ్చుకెళ్ళిన బిజెపి కార్యకర్త ప్రశాంత్

అప్రమత్తమైన పోలీసులు - అదుపులోకి తీసుకొన్న పోలీసులు

పోలీసులకు ప్రశాంత్ కు మధ్య వాగ్వివాదం

వాగులో పడి మృతి చెందిన దస్తగిరి లింగం శవంతో క్యాంపు కార్యాలయం సమీపంలో ఆందోళన

వాగులో పడి మరణించిన దస్తగిరి లింగం ది ప్రభుత్వ హత్య అంటూ ఆరోపణలు

50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి ఎమ్మెల్యే రావాలి అంటూ ఆందోళన

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయం వద్ద శనివారం ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. నియోజకవర్గంలోని కొందుర్గు మండలం విగ్గిర్యాల గ్రామానికి చెందిన దస్తగిరి లింగం నిన్న కురిసిన అతి భారీ వర్షాలకు ప్రవహిస్తున్న వాగులోకి వెళ్లి మృత్యువు పాలయ్యాడు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులోకి వెళ్లిన లింగం మరణించడంతో వాగు పై వంతెన లేని కారణంగా ఈ ప్రాణం పోయిందని ఆరోపిస్తూ బిజెపి కార్యకర్త ప్రశాంత్ తదితర గ్రామస్తులు బంధువులు లింగం శవంతో శనివారం షాద్ నగర్ పట్టణం వచ్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన రహదారిపై రాస్తారోకోకు దిగారు. ఈ సందర్భంగా పోలీసులకు ఆందోళనకారులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. పోలీసులు శవాన్ని రోడ్డుపై నుండి తీసివేస్తున్న సమయంలో బిజెపి కార్యకర్త ప్రశాంత్ తదితరులు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి బలవంతంగా వెళ్ళాడు. కార్యాలయంలో ఆ సమయంలో ఎమ్మెల్యే శంకర్ లేరు. అయినప్పటికీ ఆగ్రహంతో ప్రశాంత్ కార్యాలయంలోకి చోచ్చుకు వెళ్లడంతో పరిస్థితి ఉధృతంగా మారింది. ప్రశాంత్ పెద్ద ఎత్తున పరుగులు తీస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి వెళ్లడంతో ఆయన వెంటనే స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తదితర సిబ్బంది పరుగులు తీశారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య వావివాదం జరగడంతో క్యాంపు కార్యాలయంలో ప్రశాంత్ అనుమతి లేకుండా దూసుకు వెళ్లడం పట్ల పోలీసులు ముందస్తు చర్యగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం అతన్ని బలవంతంగా అదుపులోకి తీసుకోవాల్సి వచ్చింది. ఈ సందర్భంగా పోలీసులు లాఠీకి పని చెప్పారు. ప్రశాంత్ ను చొక్కా పట్టుకుని బయటికి



ఈడ్చుకోవచ్చారు. అనంతరం అతన్ని అతనితోపాటు ఉన్నవారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. మృతుడు దస్తగిరి లింగం వెంకిర్యాల గ్రామానికి చెందిన వాడుగా స్థానికులు చెబుతున్నారు భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో హౌస్ కీపర్ గా అతని భార్య పనిచేస్తుంది తనను తీసుకోరావడానికి తంగేడుపల్లి గేట్ దగ్గరికి వెళ్లే క్రమంలో విశ్వనాథపూర్ తంగేళ్లపల్లి మధ్య వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో అతను వాగు దాటి మృత్యుపాలు అయ్యాడు. ప్రమాద భరితంగా కొనసాగుతున్న వాగును చూసి కూడా నిర్లక్ష్యంతో దస్తగిరి లింగం వాగు దాటాడని స్థానికులు చెబుతున్నారు

# స్వాతంత్ర్యోద్యమంలో,నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో కొండా లక్ష్మణ్ ది ప్రత్యేక పాత్ర..

ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి..

షాద్ నగర్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు..

నివాళులర్పించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖుడని ఎమ్మెల్సి నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణం లోని కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో,నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడని నిఖార్సయిన తెలంగాణ వాదని తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత కూడా అని ఆయన జయంతి సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు శ్రీనివాస్ గౌడ్ కానుగు అనంతయ్య, బీఆర్ఎస్ నాయకులు శేరి శ్రీనివాస్ రెడ్డి పద్మశాలి సంఘమ్ అధ్యక్షుడు కోట జనార్ధన్, కార్యదర్శి చేన్న బాలరాజ్,కోశాధికారి బాస రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఒగ్గు కిషోర్, ప్రచార కార్యదర్శి సంకూరి నరేందర్, దాస కృష్ణయ్య,రామస్వామి, దాస రమేష్, బోనగిరి భాస్కర్, పాలది శివ, దిద్ది గోపాల్, మ్యాన బాలకృష్ణ,సాఖ రాములు, ఏరవ రమేష్, ఏలూరి లింగం, మునిగపాటి నర్సింలు, మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి మ్యాన



అరుణ, ఏలూరి వసంత, తాడూరి విజయ, యువనాయకులు దినేష్ సాగర్ చెట్ల వెంకటేష్, నందిగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ జనగాం జిల్లా లో విజయదుర్గామాత దేవాలయంలో. దుర్గావాహిని,మాతృశక్తి ఆధ్వర్యంలో దుర్గాష్టమి మహోత్సవం నిర్వహించడం జరిగింది

**సామాన్యుడి అస్త్రం జనగామ :** విశ్వహిందూ పరిషత్ జనగాం జిల్లా లో విజయదుర్గామాత దేవాలయంలో దుర్గావాహిని,మాతృశక్తి ఆధ్వర్యంలో దుర్గాష్టమి మహోత్సవం నిర్వహించడం జరిగింది10 మంది దుర్గవాహినిలు 5 మాతృశక్తిలు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయుధ పూజ, దుర్గామాత భజన, మహా నక్షత్ర హారతి నిర్వహించగా కార్యక్రమంలో జనగామ జిల్లా దుర్గావాహిని సంయోజిక మాట్లాడుతూ దుర్గాష్టమి గురించి తెలియజేస్తూ మన హిందూ సనాతన ధర్మాన్ని ఎలా కాపాడుకోవాలో వివరిస్తూ స్త్రీ అంటే అబల కాదు సబల అని యువతులకి ఏదైనా ఆపద వస్తే భయపడకుండా మహాకాళి లా ధైర్యంగా ఎదుర్కోవాలని లవ్ జిహాద్ ప్రలోభాలకు లొంగకుండా మతమార్పిడీలకు పాల్పడకుండా ఉండాలని,తనలో ఉన్న దుర్గని మేల్కోల్పాలని సూచన ఇచ్చారు ఈ ఉత్సవంలో



జనగాం,ములుగు జిల్లా మాతృశక్తి సంయోజిక బొల్లు మణి, జనగాం జిల్లా దుర్గావాహిని సంయోజిక బొల్లు ఝాన్సీ రాణి,జనగామ పట్టణ బీజేపీ మహిళా కార్యకర్త నీరజ, పిట్టల శృతి, యక్ష, సాయి వైష్ణవి, భవానీలు, జనగాం జిల్లా బీజేపీ పట్టణ అధ్యక్షుడు, విజయ దుర్గామాత ఆలయ కమిటీ చైర్మన్ పిట్టల సత్యం, పెద్దోజు జగదీష్ తహసీల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ తమ్ముడి శ్రీనివాస్ పాల్గొన్నారు

## అప్పారెడ్డి గూడ వద్ద ప్రవహిస్తున్న వాగు..

వాగులో చిక్కుకున్న కారు ఓ వ్యక్తిని కాపాడిన గ్రామస్తులు..

గత రెండు రోజులుగా ఉధృతంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు ప్రవహిస్తున్నాయి ఇందులో భాగంగా..

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం అప్పారెడ్డి గుడా వద్ద వాగు ప్రవహిస్తుండడంతో ఓ వ్యక్తి కారులో చిక్కుకొన్నాడు.దీనిని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై కారులో నుండి ముందుగా వ్యక్తిని బయటికి తీసుకువచ్చారు. మామిడిపల్లికి చెందిన యాదిరెడ్డి అనే వ్యక్తి నీటి ప్రవాహాల్లో చిక్కుకున్నాడు. అతని బయటికి తీసిన అనంతరం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి కారును బయటికి లాగారు. ప్రస్తుతం అప్పారెడ్డి గూడ మామిడిపల్లి వీర్లపల్లి



తదితర గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై వాగు ప్రవహిస్తుండడంతో ఈ గ్రామాలకు వెళ్లడానికి ఇబ్బందులు ఏర్పడ్డాయి.స్థానికులు ఇతర గ్రామాల ద్వారా తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయడం పై హర్షం

షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరక్టర్ త్రిప్పిశెట్టి కర్ణకర్

.స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు శాలువాతో ఘనంగా కర్ణకర్ ఆధ్వర్యంలో సన్మాన

ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన బీసీ కుల నాయకులు

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని బిసి రిజర్వేషన్ ను,నేడు ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సాహసోపేతమైన 42% బీసీ రిజర్వేషన్ ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడంపై షాద్ నగర్ నియోజకవర్గ తరపున బీసీ కుల సంఘాల నాయకులు ప్రభుత్వానికి మరియు పిసిసి





అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య, చెంది తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్ రాజ్ గౌడ్,అగ్గనూరి బస్వం, ఇబ్రహీం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కర్ణకర్ ,గ్రంథాలయ కమిటీ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్,గోద మాధవులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ తాలూక బీసీ సెల్ అధ్యక్షుడు జకారం శేఖర్,బాదేపల్లి సిద్దార్థ, జాంగారి రవి,విర్లపల్లి నర్సింహులు ఈదులపల్లి నర్సింలు,గంగనమోని సత్తయ్య,అనసూయ,గంద్రాతి సాయి తదితరులు బిసి రిజర్వేషన్ పై హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా పోలీసు ఆధ్వర్యంలో అరకు లోయలో కాఫీ నైపుణ్య శిక్షణ ప్రారంభం





**అల్లూరి సీతారామ రాజు :** అల్లూరి సీతారామరాజు జిల్లా నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాది కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ వారి సౌజన్యంతో, అమిత్ బర్దార్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, అల్లూరి సీతారామ రాజు జిల్లా వారి పర్యవేక్షణలో జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో అరకు లోయలో మొదటి విడత బరిస్టా కాఫీ నైపుణ్య శిక్షణా కార్యక్రమం తేది 23.09.2025 ప్రారంభించబడింది.ఈ కార్యక్రమంలో లో జిల్లా నైపుణ్యావృద్ధి అధికారిని శ్రీమతి రోహిణి గారు, కాఫీ రోహిణి గారు, కాఫీ బోర్డు శిక్షకుడు యతీశ్ గౌడ , మరియు అరకు లోయ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గోపాలరావు తదితరులు హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమానికి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, చింతపల్లి సబ్ డివిజన్లకు చెందిన 58 మంది నిరుద్యోగ గిరిజన యువత దరఖాస్తు చేసుకోగా, ఈ శిక్షణా కార్యక్రమానికి మొదటి బ్యాచ్గా 15 మందిని ఎంపిక చేశారు. ఎంపిక చేసిన వీరందరికీ 5 రోజులు పాటు తేది 23.09.2025 నుండి 27.09.2025 కాఫీ తయారీలో శిక్షణ ఇవ్వబడింది. శిక్షణ అనంతరం కాఫీ బోర్డు వారు సర్టిఫికేట్ల లు ఇస్తారు. దీని ద్వారా శిక్షణ తీసుకున్న వారికి ప్రముఖ సంస్థలు అయినటువంటి ఐరిస్టా కాఫీ, స్టార్బక్స్, కేఫ్ కాఫీ మరియూ ఇతర ప్రయివేటు కాఫీ సంస్థల్లో ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అల్లూరి జిల్లా నైపుణ్యావృద్ధి అధికారిని రోహిణీ తెలియజేశారు

## ఎంపీటీసీ, జడ్పిటిసి జీతాల బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ డిమాండ్.

**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** ఇటీవల జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సమావేశాలలో ఎంపీటీసీ,జడ్పిటిసి జీతాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ . ఆంధ్రప్రదేశ్లో సుమారు 13 వేలు మంది స్థానిక సంస్థలలో పనిచేస్తున్న ఎంపీటీసీ సభ్యులకు 2023 జూన్ నుండి 2025 ఆగస్టు వరకు 100 కోట్ల 30 లక్షలు





రూపాయలు వేతన బకాయిలు ఉన్నాయి.అదేవిధంగా జెడ్పిటిసి సభ్యులకు సుమారుగా రెండు సంవత్సరాలుగా 9 కోట్ల 50 లక్షలు రూపాయలు వేతన బకాయిలు ప్రభుత్వం చెల్లించవలసి ఉంది. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎంపీటీసీ జడ్పీటీసీ సభ్యులకు వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ డిమాండ్ చేశారు

# డిజిటల్ బుక్" ఆవిష్కరించిన పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు



**సామాన్యుడి అస్త్రం అల్లూరి సీతారామ రాజు :** పాడేరు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి శాసన సభ్యులు విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అరాచక పాలనాన్ని రెడ్ బుక్ రాజ్యాంగం నడిపిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ నాయకులకు పార్టీ కార్యకర్తలకు తప్పుడు కేసులు పెట్టి చాలా అన్యాయానికి గురి చేస్తున్నారు, అన్యాయానికి గురైన ప్రతీ కార్యకర్తకు అండగా ఉండాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఈనెల 24 తేదీన కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర స్థాయి నాయకుల సమక్షంలో డిజిటల్ బుక్ యాప్ ప్రారంభించారు, ఈరోజు జిల్లా ముఖ్య నాయకులతో కలిసి పాడేరు జిల్లా క్యాంప్ కార్యాలయంలో డిజిటల్ బుక్ యాప్ పోస్టర్ ఆవిష్కరణ చెయ్యడం జరిగింది,కావున చంద్రబాబు నాయుడు మరియు కూటమి నాయకులు, వైసీపీ నాయకులకు కానీ కార్యకర్తలకు కానీ ఎటువంటి భయ బ్రాంతులు గురి చేసి తప్పుడు కేసులు పెట్టిన ధైర్యంగా ఈ యాప్ ద్వారా సమాచారం తెలియ పరచండి రేపు మన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తప్పు చేసినా వారికి సప్త సముద్రాలు దాటి వెళ్ళినా వారికి తీసుకొచ్చి చట్టం ముందు నిలబెట్టే కార్యక్రమం జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం ప్రతి కార్యకర్తకు అండగా నిలవడానికి శ్రీకారం చుట్టారని అన్నారు.. ఈ కార్యక్రమంలో పాడేరు అరకు నియోజకవర్గాల మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ లు, జడ్పీటీసీలు, రాష్ట్ర మరియు జిల్లా అనుబంధ విభాగాల నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 50 కోట్ల వ్యాయామంతో ఏటిసి సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్





– రామగుండంలో అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో కూడిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** విద్యార్థుల అభివృద్ధి కోసం ఆధునిక సాంకేతికతను అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు .50కోట్ల వ్యాయంతో ఈ ఏటీసీ సెంటర్ ని ప్రారంభించామని ఈ సెంటర్ ద్వారా స్థానిక యువతకు నూతన అవకాశాలు లభిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు ప్రత్యేకంగా ఐటీ, స్కిల్ డెవలప్మెంట్, రోబోటిక్స్ వంటి రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సెంటర్ రామగుండం ప్రాంతానికి మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచడానికి ఈ కేంద్రం ఉపయోగ పడనుందనీ తెలిపారు .ప్రారంభం సందర్భంగా విద్యార్థులు, స్థానికులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు కృతజ్ఞతలు తెలిపారు.తాజా సాంకేతిక పరిజ్ఞానం అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు. రామగుండంలో అభివృద్ధి దిశగా మరో అడుగుగా ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిలవనుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు

# స్వస్థ వారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

**సామాన్యుడు అస్త్రం దేవీపట్నం :** ఇందుకూరుపేట హెడ్ క్వాటరర్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఈరోజు అనగా శనివారం 27వ తేదీ స్వస్థ వారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమం కేంద్ర రాష్ట్రం సంయుక్తగా దేవీపట్నం మండలంలో నాలుగవ కార్యక్రమం నిర్వహిస్తున్న డాక్టర్ క్రాంతి సౌజన్య. ఆధ్వర్యంలో ముఖ్య అతిధులుగా మండల ఎంపీడీఓ సల్మాన్ రాజ్.సర్పంచ్ కృష్ణ బాబు. టీడీపీ బీజేపీ జనసేన కూటమి పాల్గొన్నారు పాల్గొన్నారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సారాపు రాయుడు మాట్లాడుతూ పీఎం నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వం తలపెట్టిన స్వస్థ వారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమం గిరిజనులకు వరం అని తెలియచేసారు గిరిజన ప్రాంతాల్లో రక్త హీనత వాళ్ళ ఎన్నో అనార్థాలు జరిగితున్నాయని చిన్న పెద్ద తేడా లేకుండా రక్త హీనత వాళ్ళ మహిళలు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రయివేట్ గా వైద్యం చేయించుకోవాలి అంటే వేళల్లో ఖర్చు అవుతుందని తలకు మించినా బారాన్ని మోయలేక అనారోగ్యం తోనే కాలాన్ని వెళ్ళబుచ్చుతున్నారని ఎన్డీఏ ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ఉచితంగా ప్రతి టెస్ట్ చేసి ఆరోగ్య రీత్యా మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలానే వదల్సిన మందులు దగ్గరుండి చూసుకోవటానికి




తెలుసుకోవటానికి అవకాశం ఉందని ప్రతి ఒక్క మహిళా మూర్తి అవగాహన పొంది రానున్న రోజుల్లో హెల్దీగా ఉండాలని ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమం ప్రతి మహిళా సద్వినియోజం చేసుకోవాలని తెలియచేసారు ఈ కార్యక్రమం లో జనసేన సీనియర్ నాయకులు మట్టా సందీప్ నాయుడు,తాళ్లూరి పవన్ కుమార్ రెడ్డి,ఐనవిల్లి భద్రం, కొత్తపల్లి సతీష్,కోండ్ల సురేష్ రెడ్డి పాల్గొనగా బీజేపీ మండలం అధ్యక్షులు కారం రామన్న దొర, అయినాల వెంకటేశ్వరరావు,టీడీపీ నాయకులు ధాకారపు సత్యన్నారాయణ, మహిళా నాయకురాలు పోశమ్మ . పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ నేత కొండ లక్ష్మణ్ బాపూజీ

## టీ పొడితో లక్ష్మణ్ చిత్రం వేసిన రామకోటి రామరాజు

### 110వ జయంతికి రామకోటి సంస్థ ఘన నివాళి

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** ఉద్యమ శిఖరం, స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భంగా వినూతంగా టీ పొడిని ఉపయోగించి అత్య అద్భుతంగా కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రాన్ని చిత్రించి శనివారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ విముక్తికి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు, ఉద్యమ జీవి కొండ లక్ష్మణ్ బాపూజీ అని సేవలను కొనియాడారు.





## అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** అంతర్గం మండలం బ్రాహ్మణ పల్లి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ను పురస్కరించుకొని దుర్గ బావని యూత్ ఆద్వర్యం లో శనివారం రోజున 22 డివిజన్ కార్పొరేటర్ కౌశిక హరి లత అమ్మవారి పూజలో పాల్గొని అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్లు జీవో చారిత్రక మైలురాయి

### యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 9 జారీ చేయడం దేశ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిందని యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం బీసీల పక్షపాతం స్పష్టంగా చూపుతుందన్నారు. దేశంలో ఎక్కడా చేపట్టని విధంగా సమగ్ర కుల సర్వే నిర్వహించి, అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టి, తాజాగా జీవో జారీ చేయడం ద్వారా బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన రాజ్యాధికారాన్ని కల్పిస్తోందని తెలిపారు. ఈ నిర్ణయం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఎంతోగానో ఉందని, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, గ్రామాలు అభివృద్ధి చెందుతేనే,ఈ దేశం అభివృద్ధి చెందుతుంది అన్నది ఎంత నిజమో. యువతే రేపటి దేశ భవిష్యత్తుకు పునాది రాయి లాంటి వాళ్ళు అనేది అంతే నిజం. కాబట్టి, ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతరానికి అవకాశాలు ఇవ్వాలని కోరారు. ప్రతి బీసీ బిడ్డ, యువత కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## అత్యంత వైభవంగా జరుగుతున్న అమ్మవారి దేవి నవరాత్రులు.



**సామాన్యుడు అస్త్రం కోనసీమ :** దసరా మహోత్సవాలను పురస్కరించుకుని రావులపాలెం మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలోని జాతీయ రహదారి చెంతనే కొత్త సెంటర్ నందు కొలువై ఉన్న కనకదుర్గమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రులల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు జరుగుతున్న అమ్మవారి నవరాత్రులల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం రావులపాలెం వారి విఘ్నేశ వైష్ణవి కూచిపూడి నాట్యలయం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మహిళలు పలువురు నాయకులు అమ్మవార్లను దర్శించుకుని భక్తి పాటలతో చేసిన కూచిపూడి నాట్యలయ కార్యక్రమాన్ని తిలకించారు

## రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ శాస్త్రీయ పద్ధతిలో చేయాలి

### 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలి

### సిపిఐ ఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** గజ్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలో రీజినల్ రింగ్ రోడ్ శాస్త్రీయ పద్ధతిలో భూసేకరణ నిర్వహించి 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గజ్వేల్ ఆర్డీవో గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ జగదేవ్పూర్ మర్కుక్ గజ్వేల్ వర్గల్ రాయపోలు మండలాల పరిధిలోని సుమారు 20 గ్రామాల నుండి రీజినల్ రింగ్ రోడ్ వెళుతుందని సుమారు 980ఎకరాల భూమి రీజినల్ రింగ్ రోడ్ కు అవసరం ఉందని సర్వే చేశారని అన్నారు. గజ్వేల్ ప్రాంతంలో రీజినల్ రింగ్ రోడ్డును పేదల బలహీన వర్గాల భూమి నుండి వెళ్తుందని అనేక మంది పేదలు భూమికి దూరమవుతున్నారని అన్నారు. గజ్వేల్ ప్రాంతం రాష్ట్ర రాజధానికి దగ్గరగా ఉండడం, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని స్థలం విలువ ఒక ఎకరానికి సుమారు రెండు మూడు కోట్ల వరకు ఉందని అన్నారు. ప్రభుత్వ నిర్వహించిన భూ సేకరణ ద్వారా రైతులు సుమారు 2500 పై కుటుంబాలకు ఉపాధి కోల్పోతున్నారని ప్రభుత్వం సమగ్రంగా శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించి భూ సేకరణ తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎక్కువ సంఖ్యలో వలయాలు చేపట్టకుండా భూమిని కాపాడాలని అన్నారు. భూసేకరణ జరిగిన రైతులందరికీ భూమికి బదులు ప్రత్యామ్నాయంగా భూమిని ఇవ్వాలని, లేనిచో బహిరంగ మార్కెట్లో ధరకు అనుగుణంగా మూడు రేట్లు ఇవ్వాలని అన్నారు. ప్రతి కుటుంబానికి 250 గజాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమగ్రంగా సర్వే నిర్వహించకపోతే, తగిన విధంగా నష్టపరిహారం ఇవ్వకపోతే సిపియం ఆధ్వర్యంలో రాబోయే కాలంలో ఆందోళన చేపడుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రాజు. భూమి బాధితులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ వడ్లకొండ సెక్టార్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**పండుగ సాంప్రదాయాలను కాపాడుకోవాలి ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత**

**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ మండలంలోని వడ్లకొండ గ్రామంలో వడ్లకొండ షామీర్పేట్ సెక్టర్ల ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు బతుకమ్మ సంబరాలను జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ల స్వయంగా పూలను సేకరించి బతుకమ్మను పేర్చి పండగ సాంప్రదాయాలను గుర్తు చేసుకున్నారు ఈ సందర్భంగా వైసీడీఎస్ సూపర్వైజర్ వసంత పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది మన తెలుగు ప్రజల్లో ఒక గొప్ప వెలుగులు నింపే పండగా సబ్బండ వర్గాల ప్రజలు ఐక్యంగా జరుపుకునే పండగ బతుకమ్మ అని కొనియాడారు పండుగ సాంప్రదాయాలను భవిష్యత్ తరాలు గౌరవించాలంటే ఎప్పుడు మహిళలు జరుపుకుంటూ ఐక్యతను చాటాలన్నారు ఆటపాటలతో కళా ప్రదర్శన నృత్యాలను అంగన్వాడీ టీచర్లు ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దడిగే పద్మ, యాకాలక్ష్మి, శారద రాజేశ్వరి,లక్ష్మి, ఎల్లమ్మ, యాదలక్ష్మి, అనంతలక్ష్మి తదితర అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు



# రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడికి తరలిన త్రిబుల్ ఆర్ బాధితులు..

**రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతాం సిపిఎం జిల్లా నాయకులు ఎన్ రాజు..**


**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** త్రిబుల్ ఆర్ రోడ్ అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ ఈరోజు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి కలెక్టరేట్ కు షాద్నగర్ నియోజకవర్గం కేంద్రం నుంచి కేశంపేట్ మండలం గ్రామస్తులు 9 రేకుల నిడద వెల్లి ఫరూఖ్ గర్ మండలంలోని భీమారం అయ్యవారిపల్లి ఉప్పరిగడ్డ తండా కొందుర్గు మండలంలోని తంగేళ్లపల్లి చెరుకుపల్లి తుమ్మలపల్లి త్రిబుల్ ఆర్ బాధిత రైతు కుటుంబాలు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ధర్నాకు తరలి వెళ్లినట్లు సిపిఎం షాద్నగర్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీను నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు రాజు కలెక్టరేట్ ధర్నాలో మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలైన్మెంట్ను ప్రకటిస్తూ అట్లాగే రూట్ మ్యాప్ ఇస్తూ సర్వే నెంబర్లతో సహా ఇవ్వటం వలన ఆ సర్వే నెంబర్ లో ఉన్నటువంటి రైతులు అనేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతూ అనేక రూపాలలో నిరసన వ్యక్తం చేయాలని ముఖ్యంగా ఈ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మ్యాపు లో ఉన్నటువంటి భూముల పట్టాదారులు మొత్తం పేద రైతాంగం ఒక్కొక్కరికి రెండు ఎకరాలు మూడు ఎకరాలు ఉన్నటువంటి పేదలు మాత్రమే ఉన్నారు. ఇట్టి పేద రైతులు అట్టి భూములపై వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది. ఇట్టే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ఒకచోట ఒకరకంగా ఇంకోచోట ఇంకోరకంగా ప్రకటిస్తూ ఇది కేవలం ఎక్కడ ప్రకటించిన అట్టి భూముల రైతులు పేద రైతులు ఉన్నారు. ఇది కేవలం పెట్టుబడుదారుల ప్రయోజనం కోసమే ఈ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ను చేస్తున్నారని ఇది పేద రైతుల కోసం కాదని ఇది పేదరిక రైతుల కోసం కాదని అందుకనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి నిత్యం వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నటువంటి మా పేద రైతుల పొట్ట కొట్టొద్దని రైతులు తీవ్రమైనటువంటి



ఆందోళన గురవుతున్నారు.దీని వలన పేద రైతులు మా భూములు పోవడం వల్ల మేము జీవించేది ఎట్లా బ్రతికేది ఎట్లా అని మనం ఏదైనా గురవి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అందుకని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆలోచించి పేద రైతులకు భూముల జోలికి రావద్దని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పేదల పొట్ట కొట్టొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో 90% రైతులకు చిన్న సన్నకారు రైతులు త్రిబుల్ ఆర్ అలైన్మెంట్లో తమ భూములను కోల్పోతున్నారన్నారు. కాబట్టి పాత అలైన్మెంట్ ప్రకారమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిచో రైతులను సమీకరించుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు రైతులకు న్యాయం జరిగే వరకూ ఈ పోరాటం కొనసాగుతుందని రైతుల పక్షాన పోరాడి సాధించేవరకు ఈ పోరాటాన్ని వదిలేస్తే లేదని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జగన్ రాజు కురుమయ్య వెంకటయ్య రైతులు లక్ష్మయ్య నగేష్ శ్రీనివాస్ చంద్రకాంత్ రమేష్ రాంసింగ్ రాజు రాంజీ నాయక్ రవి నాయక్ అమృనాయక్ మంగ్య నాయక్ పాండు నాయక్ బద్రి నాయక్ పూజారి సత్య సుదర్శన్ రెడ్డి యాదయ్య భీమయ్య మల్లయ్య సత్తయ్య మంజుల యాదమ్మ. విజయ అనంతమ్మ మణెమ్మ లక్ష్మమ్మ కుమార్ వెంకటయ్య హరీష్ శివరాములు తదితరులు పాల్గొన్నారు

# సోషల్ మీడియా దుర్వినియోగం పైన ఉక్కుపాదం

**సామాన్యుడి అస్త్రం పాడేరు** సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేసి అసభ్యకర, అభ్యంతరకర పోస్టులు పెడుతున్న వారిపై ఇక సహనం ఉండదని విశాఖపట్నం రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జట్టి స్పష్టం చేశారు.శనివారం జరిగిన సమీక్షా సమావేశంలో అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల ఎస్పీలు, డియుఎస్‌సీలు (డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్) పాల్గొన్నారు. ఈ సమావేశంలో సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, ప్రజాస్వామ్యానికి భంగం కలిగించే తప్పుడు ప్రచారాలు, ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న అసభ్యకర పోస్టుల పరంపర గురించి చర్చించారు.అభ్యంతరకర పోస్టులకు తావులేదుడీఐజీ గోపీనాథ్ జట్టి మాట్లాడుతూ మహిళలను అవమానించేలా పోస్టులు పెట్టే వారిని కఠినంగా శిక్షించడమే కాకుండా, వారు సామాజిక మాధ్యమాలను తమ వ్యక్తిగత దురుద్దేశాలకు వేదిక చేసుకోవడాన్ని ఇక ఏమాత్రం సహించబోమన్నారు.ప్రతీ పోస్టును కచ్చితంగా పర్యవేక్షిస్తున్నామని, నిందితులెంతమంది ఉన్నా వారందరిపై చట్టపరమైన చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించారు.నోడల్ అధికారులు ప్రత్యేక బృందాలు సోషల్ మీడియా నేరాలపై పర్యవేక్షణ కోసం :ప్రతి జిల్లాలో ఒక నోడల్ అధికారిని నియమించా లని ఆదేశించారు.అతని ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ఆధునిక సాంకేతిక పద్ధతులతో నిరంతర పరిశీలన కొనసాగించాలని సూచించారు.అభ్యంతరకర పోస్టులు వేసే వ్యక్తులను నిర్ధారించడంతో పాటు, వారు ఏ తరహా నేరం చేశారు?, వారి మీద ఏ చట్టపరమైన




నిబంధనలు వర్తిస్తాయి?, అనే వివరాలతో రోజువారీ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.వ్యవస్థీకృత నేరంగా పరిగణనతరచూ అభ్యంతరకర పోస్టులు పెడుతున్న వాళ్లను మరియు వారికి సహకరిస్తున్నవాళ్లను "వ్యవస్థీకృత నేరం" చేసినట్లుగా పరిగణించి, సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని డీఐజీ స్పష్టం చేశారు.ప్రతీ జిల్లాలో ఇలాంటి కేసుల గురించి ప్రత్యేక డేటాబేస్ నిర్వహణ తప్పనిసరి అని గోపీనాథ్ జట్టి తెలిపారు.కేసుల గణాంకాలు ఇప్పటివరకు విశాఖపట్నం రేంజ్ పరిధిలో:134 కేసులు నమోదు అయ్యాయి.వాటిలో 106 మందిని అరెస్ట్ చేశారు.57 కేసులకు ఛార్జీషీట్లు దాఖలయ్యాయి.25 కేసులు కోర్టులో విచారణ దశలో ఉన్నాయని వివరించారు. దర్యాప్తులో వేగం, పర్యవేక్షణలో కఠినత్వం డియుఎస్‌సీలు తమ పరిధిలో నమోదైన సోషల్ మీడియా కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎస్పీలు వ్యక్తిగతంగా పర్యవేక్షించి దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. కేసుల విచారణ ఎంత త్వరగా పూర్తవుతుం దన్నది వారి సమర్థతను ప్రతిబింబిస్తుందని ఆయన సూచించారు.

## ఇల్లందకుంట మండల పరిషత్ కార్యాలయంలో మహిళా రిజర్వేషన్ లాటరీ



**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** ఇల్లందకుంట మండల పరిషత్ కార్యాలయంలో ఈరోజు రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మహిళా రిజర్వేషన్ కోసం లాటరీ ప్రక్రియ నిర్వహించబడింది. మొత్తం 166 వార్డులకు గాను ఈ లాటరీ విధానంలో రిజర్వేషన్లు కేటాయించబడినాయి. ఈ కార్యక్రమం వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో పారదర్శకంగా జరిగింది. మండల ఎన్నికల అధికారులు మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం ప్రజాస్వామ్య బలానికి దోహదం చేస్తుందని తెలిపారు

## మున్సిపల్ కమిషనర్ కీ వినతిపత్రం అందజేసిన సూర్యవంశ ఆరెకటిక సంఘం నాయకులు



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** దేశంలో అనాదిగా ఎంతో ఘనంగా జరుపుకునే దసరా పండుగ విషయం అందరికీ విధితమే కానీ ఈసారి దసరా మరియు గాంధీ జయంతి రెండు ఒకేసారి రావడంతో అటు ప్రజలు ఇటు మటన్ వ్యాపారస్తులు ఆందోళనలో ఉన్నారు అహింసా వాదిగా గాంధీపై గౌరవం ఉన్న వందల సంవత్సరాల నుండి మన భారత సమాజం దసరా ఘనంగా జరుపుకుంటుంది . ఎంత పేదవాడైన ధనవంతుడైన మాంసాహారులు ఎంతో కొంత తీసుకొని పోయి నైవేద్యం పెట్టి సంతోషంగా గడుపుతారు. కాబట్టి ప్రజల మనోభావాలను మా యొక్క జీవనోపాధి కూడా మటన్ అమ్మకమే పండుగ పూట మా కడుపులు మధ్చుకొని గాంధీ జయంతిని జరుపుకోవాలని ఒకవేళ గాంధీ గారు బ్రతికుంటే చెప్పకపోయే వారేమో మా అందరి బాధలను గుర్తించి మటన్ అమ్ముకోవడానికి అవకాశం కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది... వీలైనంత త్వరగా మీరు స్పందిస్తారని ఆశిస్తూ

## శ్రీ లలితా త్రిపుర సుందరి రూపంలో దుర్గా మాతను దర్శించుకున్న ఏ ఏం సి చైర్మన్ బుర్ర రాములు గౌడ్

**సామాన్యుడి అస్త్రం పెగడపల్లి** శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి రూపంలో నచర్ల శ్రీ సీతా రామ చంద్ర స్వామి ఆలయం లో కొలువు దీరిన దుర్గా మాతను దర్శించుకున్న పెగడపల్లి ఎ ఏం సి చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మరియు ఆలయ కమిటీ చైర్మన్ బండి వెంకన్న లలిత అంటే లావణ్యం త్రిపుర సుందరి అంటే ఆనందం కలిగించేది అని అర్థం. ఆత్మ, మనసు, శరీరం అనేవి మూడు పురాలు. ఈ



త్రిపురాల్లో ఉండే రాక్షసత్వాన్ని తొలగించి అమ్మ తన సౌందర్యాన్ని నింపి త్రిపుర సుందరి దేవిగా విలసిల్లింది. లలితా దేవి నెలవంకను కిరీటంగా ధరించి, పై రెండు చేతుల్లో పాశం, అంకుశం కింది రెండు చేతుల్లో చరక బిందు మరియు ఐదు పూల బాణాల్లో ధరించి ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్,కోశాధికారి రంగు ప్రభాకర్ గౌడ్ మరియు భక్తులు కేశ రమేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు

## మెడికల్ సిట్లు సాధించిన ముగ్గురు విద్యార్థులు

**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ పట్టణానికి చెందిన మల్లిగారి రాజు చంద్రకళ దంపతుల కుమార్తె సాహిత, ఇలిటమ్ రవి సుమలత దంపతుల కుమారుడు సుశాంత్, గార్లను ఏంబిబిఎస్





సీట్లు సంపాదించిన సందర్భంగా జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది..మరియు కన్నరపు రజిత నర్సయ్య దంపతుల కుమార్తె రిషిక అందుబాటులో లేని సందర్భంగా ఫోన్లో మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఈ సందర్భంగా దుసరి ధనలక్ష్మి శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లలను కష్టపడి చదివించి మంచి మార్గంలో తీర్చిదిద్దిన తల్లితండ్రులకు అభినందనలు తెలియజేస్తూ మిగతా యువత వీరిని ఆదర్శంగా తీసుకొని వివిధ రంగాల్లో రాణించాలని కోరుకుంటూ మీ జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్మన్ దుసరి ధనలక్ష్మి శ్రీకాంత్

# అమోర్ హాస్పిటల్స్ వాక్‌థాన్ కార్డియో అవగాహన శిబిరం




**అస్త్రం, హైదరాబాద్ :** వరల్డ్ హార్ట్ డే 2025 సందర్భంగా, నగరంలో ప్రముఖ ఆరోగ్యసేవా సంస్థ అయిన అమోర్ హాస్పిటల్స్ వాక్‌థాన్ మరియు కార్డియో అవగాహన శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం గుండె ఆరోగ్యంపై అవగాహన పెంచడం మరియు ఫిట్‌నెస్‌ను జీవనశైలిగా ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఉదయం 6:00 గంటలకు అమోర్ హాస్పిటల్స్ నుంచి ప్రారంభమైన వాక్‌థాన్, ఐడీఎల్ లేక్ రోడ్ మార్గంగా 5 కిలోమీటర్ల దూరం కవర్ చేసి తిరిగి హాస్పిటల్ క్యాంపస్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమం ప్రొఫెషనల్ ఫిట్‌నెస్ ట్రైనర్ మరియు ఫిజియోథెరపిస్ట్ ఆధ్వర్యంలో వార్మప్ సెషన్‌తో ప్రారంభమైంది. అనంతరం రూట్ వివరాలు, హైడ్రేషన్ పాయింట్లు మరియు వైద్య సహాయంపై సేఫ్టీ బ్రీఫింగ్ ఇచ్చారు. పాల్గొన్న వారి భద్రత కోసం లీడ్ మరియు టెయిల్ వాహనాలు పూర్తిగా వెంట నడిచాయి. ఈ సందర్భంగా అమోర్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కిషోర్ బి రెడ్డి మాట్లాడుతూ, " వరల్డ్ హార్ట్ డే మనకు చికిత్స ఎంత ముఖ్యమో నివారణ కూడా అంతే ముఖ్యమని గుర్తు చేస్తుంది. ఈ వాక్‌థాన్ మరియు అవగాహన శిబిరం ద్వారా ప్రజలు తమ హృదయ ఆరోగ్యం కాపాడుకోవడానికి క్రియాశీలకమైన చర్యలు తీసుకోవాలని ప్రోత్సహిస్తున్నాం. ఇది కేవలం హృదయానికి మాత్రమే కాకుండా మానసిక ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఆందోళన, నిరాశ తగ్గించడంలో సహాయపడుతుంది, శక్తిని పెంచుతుంది, నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. క్రమమైన కదలికలు ఎముకలు, కండరాలను బలపరుస్తాయి, బరువును నియంత్రించడంలో సహాయపడతాయి మరియు మెదడు పనితీరు, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి" అన్నారు. వాకథాన్ అనంతరం అమోర్ హాస్పిటల్స్ తమ ప్రాంగణంలో రోజు పొడవునా కార్డియో అవగాహన శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరంలో ఉచిత కన్సల్టేషన్లు, స్క్రీనింగ్స్, అలాగే కార్డియాలజిస్టులతో ఇంటరాక్టివ్ సెషన్లు ఏర్పాటు చేయబడ్డాయి. వీటితో హృదయ వ్యాధుల నివారణ, ప్రారంభ దశలో గుర్తించడం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిపై కమ్యూనిటీకి అవగాహన కల్పించారు.

# మసీదు బండలో పలు కాలనీలకు ముంపు ముప్పు





- అపర్ణ కట్టిన అడ్డు గోడే కారణం -కాలనీవాసుల పిర్యాదు
- ఆక్రమణలు ఎవరైనా వదిలేది లేదు పి ఏ సి చైర్మన్ గాంధీ హెచ్చరిక

**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి:** మసీదు బండ ప్రభుపాద లేఔట్ కాలనీలో వరద నీటి ప్రవాహానికి అడ్డుగా అపర్ణ కన్స్ట్రక్షన్స్ కట్టిన గోడ తీవ్ర సమస్యగా మారింది. వర్షం పడితే నీరు వెనక్కి చేరి ఇళ్లలోకి చేరడంతో కాలనీవాసులు ముంపు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
శనివారం సంఘటన స్థలాన్ని సందర్శించిన ఆరెకపూడి గాంధీ గోడ తొలగింపు పనులను పరిశీలించి అధికారులను కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ "ప్రజల సమస్యలను లెక్క చేయకుండా స్వలాభం కోసం అపర్ణ కన్స్ట్రక్షన్స్ నాళాలను తిప్పుతున్నారు. మసీదు బండ, గోపన్‌పల్లి, గంగారం ఎక్కడ చూసినా ఇదే దృశ్యం. వర్షం వస్తే 8 అడుగుల లోతులో కాలనీలు మునిగిపోతున్నాయి. ఆక్రమణలు చేసినవారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదు. నిర్దాక్షిణ్యంగా గోడలు కూల్చి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూస్తాం. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవు" అని హెచ్చరించారు. అలాగే, "కాలనీవాసుల సమస్య ఏదైనా నా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తాను. నా సహకారం ఎల్లప్పుడూ మీతోనే ఉంటుంది" అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, ఎర్రగడ్డ శ్రీనివాస్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, కోడిచెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# మసీదుబండలో దేవి నవరాత్రులు సంబరాలు





ముఖ్యఅతిథిగా పాల్గొని పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి:** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదుబండ విలేజ్ లో దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగాయి. భక్తుల కౌశలంతో, ఆలయ వాతావరణంలో ప్రత్యేక పూజలు, ఆచార కార్యక్రమాలు
నిర్వహించబడ్డాయి. ఈ ఉత్సవాల్లో పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ జేరిపేటి జైపాల్ మరియు అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని, అమ్మవారి ఆశీర్వాదం పొందారు. పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ "దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించాలి. అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో జీవించాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మారబోయిన రాజు యాదవ్, ఎర్రగడ్డ శ్రీనివాస్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, మల్లేష్, కోడిచెర్ల రాములు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా మాత అమ్మవారి పూజల్లో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేట్ రాగం

**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి:** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తారానగర్ మరియు ఓల్డ్ లింగంపల్లి విలేజ్ లో శ్రీ దుర్గా మాత అమ్మవారి పూజ కార్యక్రమాలు దసరా పర్వదినం పురస్కరించుకుని ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం లో స్థానికులు, భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహపూర్వకంగా ఆచారాలను కొనసాగించారు. ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ గాంధీ మరియు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొని, స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల సందర్భంగా ఆయన మాట్లాడుతూ "అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. భక్తులు శ్రద్ధతో పూజల్లో పాల్గొని శాంతి, సౌభాగ్యాన్ని పొందాలి. ప్రజల ఈ ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఘనంగా జరిగేలా చూసుకుంటాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, భాస్కర్ రెడ్డి, అఖిల్, వినయ్, రేవంత్ రాజ్ ముదిరాజ్, భరత్ గౌడ్, కిరణ్ యాదవ్, రేవంత్, సాయి గౌడ్ మరియు హనుమాన్ యూత్ అసోసియేషన్ మెంబర్స్ పాల్గొని భక్తులకోసం ఏర్పాట్లు చూసుకున్నారు. భక్తులందరూ పూజా స్థలంలో పెద్దగా సంఖ్యలో చేరి అమ్మవారి దర్శనం పొందుతూ, సాంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలకు శ్రద్ధ చూపారు. ఉత్సవాల వాతావరణం మొత్తం భక్తి పరవశంతో, శాంతి, సౌభాగ్య భావంతో నిండింది.



ఈ కార్యక్రమం ద్వారా స్థానికులు మరియు భక్తులు సాంప్రదాయ, భక్తి కలిగిన ఉత్సవాలను ఆస్వాదిస్తూ, అమ్మవారి ఆశీస్సులు పొందే అవకాశం పొందారు. ఇతర నాయకుల పాల్గొనడం ద్వారా ఉత్సవాలు మరింత శ్రద్ధార్ధకంగా మరియు సమగ్రంగా నిరహించారు.

## గది పక్కనే గంజాయి తోట... పోలీసుల వలలో యువకుడు



**సామాన్యుడి అస్త్రం, బొల్లారం:** సంగారెడ్డి జిల్లా బొల్లారం లో గంజాయి వ్యాపారిపై పోలీసులు వల వేసి పట్టుకున్నారు. శుక్రవారం ఐడీఏబొల్లారం రోడ్డుపై వాహనాల తనిఖీ చేస్తున్న ఎస్ఐ కిష్టరెడ్డి బృందం ఒక ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడిని ఆపి పరిశీలించగా, అతడి వద్ద 98 గ్రాముల ఎండిన గంజాయి బయటపడింది. నిందితుడు పబ్లిక్ రాయ్ భారిమల్ (26), ఒడిశా పూరి జిల్లా వాసి, ప్రస్తుతం బొల్లారంలో కూలీ పనులు చేస్తూ ఉంటున్నాడని పోలీసులు వెల్లడించారు. విచారణలో అతడు గంజాయి సేవించే అలవాటు ఉన్నట్టు, గింజలను గదికి పక్కన వేయించి మొక్కలు పెంచి, వాటిని ఎండబెట్టి వాడటమే కాకుండా అమ్మకాలకూ దిగుతున్నట్టు ఒప్పుకున్నాడు.అక్కడినుంచి పోలీసులు 19 గంజాయి మొక్కలు (బరువు 14.30 కిలోలు), 90 గ్రాముల ఎండిన గంజాయి, ఒక పల్సర్ బైక్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. గతంలోనూ ఇదే నిందితుడు చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మత్తు పదార్థాలు మరియు మానసిక ప్రభావిత పదార్థాల చట్టం (ఎన్ డి పి యస్) కేసులో చిక్కుకున్నట్టు బొల్లారం పోలీసులు తెలిపారు. ప్రస్తుతం మరో కేసు నమోదు చేసి రిమాండ్ కి పంపించారు.

## మన బస్తి బాటలో యువ నేత రవి యాదవ్ దూకుడు



**సామాన్యుడి అస్త్రం,శేరిలింగంపల్లి:**మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ని గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 106వ డివిజన్‌లో జరుగుతున్న మన బస్తి బాట కార్యక్రమంపై ఇద్దరూ విస్తృతంగా చర్చించారు. ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కరించడానికి చేపట్టిన ఈ కార్యక్రమం విజయాలను రవి యాదవ్ వినోద్ కుమార్ కి వివరించారు. ప్రజల సమస్యలపై నేరుగా చొరవ చూపుతున్న రవి యాదవ్ ప్రయత్నాలను వినోద్ కుమార్ హృదయపూర్వకంగా అభినందించారు. వినోద్ కుమార్ మాట్లాడుతూ "యువ నాయకులు ఇలా ప్రజల సమస్యలను నేరుగా అవగాహన చేసుకుని పరిష్కరించడం అత్యంత ప్రశంసనీయం. రవి యాదవ్ సేవా భావన అనుకరణీయం" అన్నారు. "వినోద్ కుమార్ అన్నా అనుభవం, మార్గదర్శకత్వం మాకు మరింత బలం ఇస్తుంది. ప్రజల సేవ, పార్టీ కోసం మా కృషిని ఇంకా ప్రభావవంతంగా కొనసాగిస్తాం" అని రవి యాదవ్ అన్నారు.

## శిల్పారామంలో నవరాత్రి, బతుకమ్మ దసరా సంబరాలు

"సారీస్ ఆఫ్ ఇండియా" మేళా సందడి




**అస్త్రం, హైదరాబాద్ :** మాదాపూర్ శిల్పారామం ప్రాంగణంలో పండుగల వాతావరణం నెలకొంది. నవరాత్రి, బతుకమ్మ దసరా సెలెబ్రేషన్స్తో పాటు సారీస్ ఆఫ్ ఇండియా మేళా ఘనంగా ప్రారంభమైంది.డెవలప్‌మెంట్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో, హైదరాబాద్ వీవర్స్ సర్వీస్ సెంటర్ సమన్వయంతో ఈ మేళాను ఏర్పాటు చేశారు. దాదాపు 100 చేనేత స్టాల్స్ను ఏర్పాటు చేసి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా నూలు చీరలను ప్రదర్శనకు, విక్రయానికి ఉంచారు. మేళాలో బనారస్, చెందేరి, కోట, గుజరాతీ, ఉప్పాడ, కాశ్మీరీ వంటి విభిన్న శైలుల చీరలు అందుబాటులోకి వచ్చాయి. ప్రత్యేకమైన డిజైన్లు, సాంప్రదాయ నైపుణ్యం కలగలిపిన ఈ చీరలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి.
పండుగల సందర్భంగా కుటుంబాల సమేతంగా వస్తున్న సందర్శకులు మేళా స్టాల్స్‌లో విస్తృతంగా షాపింగ్ చేస్తూ ఆనందిస్తున్నారు. శిల్పారామం ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడుతోంది.

## హిమాయత్‌నగర్ టిటిడికి కొత్త చైర్మన్

- నిన్న నేమూరి శంకర్ గౌడ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం
- వేద పండితుల ఆశీర్వాదాలతో ఘనంగా జరిగిన కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం, హైదరాబాద్:** హిమాయత్‌నగర్ టిటిడి ఆలయంలో ఘనంగా లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలో తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ నేమూరి శంకర్ గౌడ్ హృదయపూర్వకంగా ప్రమాణ స్వీకారం చేశారు.కార్యక్రమానికి వేద పండితులు హాజరై పూజలు నిర్వహించి శంకర్ గౌడ్ కి దివ్య ఆశీర్వాదాలు అందించారు. భక్తులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో చేరి, ఈ ఘనమైన సందర్భంగా శంకర్ కి అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న వేద పండితులు, అధికారులు, స్థానిక నాయకులు శంకర్ భవిష్యత్ సేవలపై విశేషంగా ఆశాభావాలు వ్యక్తం చేశారు. జనసేన పార్టీ నాయకులు, స్థానిక కార్పొరేటర్ లు మరియు ఆలయ కమిటీ సభ్యులు కూడా ఉత్సాహంగా పాల్గొని, భక్తులతో కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ "ప్రజల సౌభాగ్యం కోసం, భగవంతుని దివ్యకృపతో, నేను ప్రతిరోజూ కృషి చేస్తాను. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించి, శ్రేయోభిలాషి సేవలను అందించేలా చూస్తాను" అని హృదయపూర్వకంగా తెలిపారు.

# డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రాభివృద్ధి

**భువనేశ్వర్ :** 'ఇప్పటివరకు మా ప్రభుత్వం దేశవ్యాప్తంగా నాలుగు కోట్లకు పైగా పక్కా ఇళ్లను నిర్మించింది. ఒడిశాలో ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, అతని బృందం అభివృద్ధి కోసం పాటుపడుతోంది. ఇక్కడి ప్రజలకు 50 వేల పక్కా ఇళ్లను అందించాం. గిరిజన సమాజంలో వెనుకబడిన వారికి కూడా మేము ప్రత్యేక సహాయం అందిస్తున్నాం. ఏ దేశమైనా ఆర్థికంగా సాధికారత సాధించాలంటే నౌకా నిర్మాణంపై దృష్టి సారించాలి. బీజేపీ ప్రభుత్వం ఈ దిశగా ప్రధాన అడుగు వేసింది. నౌకా నిర్మాణాన్ని ప్రోత్సహించేందుకు మేము రూ. 70 వేల కోట్ల ప్యాకేజీని ఆమోదించాం. ఇది భారతదేశానికి రూ. 4.5 లక్షల కోట్ల పెట్టుబడిని తెస్తుంది. డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది' అని ప్రధాని మోదీ తన ఒడిశా పర్యటనలో పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబర్ 27న ఒడిశాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఝార్సుగూడలో, టెలికమ్యూనికేషన్స్, రైల్వేలు, ఆరోగ్య సంరక్షణ, ఉన్నత విద్య, నైపుణ్య అభివృద్ధి, గ్రామీణ గృహనిర్మాణం తదితర రూ. 60 వేల కోట్లకు పైగా విలువైన బహుళ ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఝార్సుగూడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

ఈరోజు ప్రారంభమైన బెర్హంపూర్–ఉధ్నా అమృత్ భారత్ రైలు



గుజరాత్‌లోని ఒడియా ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని ఝార్సుగూడ ర్యాలీలో ప్రధాని మోదీ పేర్కొన్నారు. బీఎస్ఎన్ఎల్‌కు చెందిన స్వదేశీ 4జీ సేవలు ఈరోజు ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ ర్యాలీకి ముందు ప్రధాని నరేంద్ర మోదీ అంత్యోదయ గృహ యోజన కింద 50 వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ పథకం కింద వికలాంగులు, వితంతువులు, ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్నవారు, ప్రకృతి వైపరీత్యాల బాధితులతో పాటు బలహీన గ్రామీణ కుటుంబాలకు పక్కా గృహాల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించనున్నారు.

డిజిటల్ ఇండియా ఫండ్ కింద, 18,900 కంటే ఎక్కువ 4జీ టవర్లు నిర్మించడం జరిగింది. ఇవి మారుమూల ప్రాంతాలతోపాటు, సరిహద్దు, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలోని సుమారు 26,700 గ్రామాలను కలుపుతాయి. ఈ టవర్లు 2 మిలియన్లకు పైగా కొత్త వినియోగదారులకు సేవలు అందిస్తాయి. ఈ టవర్లు సౌరశక్తితో నడిచేవి, వీటిని భారతదేశంలో అతిపెద్ద గ్రీన్ టెలికాం టవర్ కాంప్లెక్స్‌గా, స్థిరమైన మౌలిక సదుపాయాల వైపు ఒక అడుగు ముందుకు వేస్తాయి ప్రధాని మోదీ శంకుస్థాపన చేసి, అనేక రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. ఇవి కనెక్టివిటీని, ప్రాంతీయ అభివృద్ధిని పెంచుతాయి. వీటిలో సంబల్పూర్–సరళ రైలు ఫ్లైఓవర్ శంకుస్థాపన, కోరాపుట్–బైగూడ లైన్ డబ్లింగ్, మనబార్–కోరాపుట్–గోర్పూర్ లైన్ ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు ఒడిశా తోపా పొరుగు రాష్ట్రాల మధ్య వస్తువులు, ప్రజా రవాణానున మెరుగుపరుస్తాయి. స్థానిక పరిశ్రమలు, వాణిజ్యాన్ని కూడా బలోపేతం చేస్తాయి. బెర్హంపూర్–ఉధ్నా (సూరత్) మధ్య నడిచే అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాని మోదీ జెండా ఊపి ప్రారంభించారు. ఇది అంతర్ రాష్ట్ర ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. పర్యాటకాన్ని పెంచుతుంది. ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. బెర్హంపూర్‌లోని ఓఐఅఉ మెడికల్ కాలేజీ, సంబల్‌పూర్‌లోని ఎఓటూంఖీ లను ప్రపంచ స్థాయి సూపర్–స్పెషాలిటీ ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేయడానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.

# ఆ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లే..

తమిళనాడుకు చెందిన ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు విజయ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జోరు పెంచారు. శనివారం తమక్కల్ జిల్లాలోని వెస్టర్న్ కొంగు రీజియన్‌లో విజయ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే పైన, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపైన విమర్శల వర్షం కురిపించారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డీఎంకే పార్టీకి ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లేనని విజయ్ అన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతో స్టాలిన్ ప్రభుత్వం బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని చూస్తోందని ఆరోపించారు. పరిస్థితులకు అనుగుణంగా మారిపోవడం డీఎంకే నేతలకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ఇలాంటి అవకాశవాద రాజకీయాలను ప్రోత్సహించొద్దని ప్రజలకు సూచించారు. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా తాము ఎప్పటికీ బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. అవకాశవాద ఒప్పందాలతో తమిళనాడు రాష్ట్రానికి ఎన్నటికీ ద్రోహం చేయబోమని ఆయన తేల్చి చెప్పారు. ఈరోజు డీఎంకేకు ఓటు వేస్తే అది పరోక్షంగా బీజేపీకి ఓటు వేయడమే అవుతుందని అన్నారు. అధికార డీఎంకే కేంద్ర ప్రభుత్వంతో రహస్య ఒప్పందం



కుదుర్చుకుందని ఆయన ఆరోపించారు. భవిష్యత్తులో తమిళనాడులో టీవీకే ప్రభుత్వం ఏర్పడితే రోడ్లు, పరిశుభ్రమైన తాగునీరు, ఆరోగ్య సంరక్షణ, మహిళల భద్రత వంటి ప్రాధాన్యతాంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఆచరణ యోగ్యమైన ప్రణాళికలను మాత్రమే తాము ప్రకటిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆకాశంలో కోటలు నిర్మించాలనే ఆలోచన తమకు లేదని ఆయన స్పష్టం చేశారు. అమెరికా తరహా రోడ్లు నిర్మిస్తామని ఆచరణకు అందని హామీలు ఇవ్వబోమని ఆయన తేల్చి చెప్పారు.

నమక్కల్ తమిళ స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచిన భూమి అని ఆయన అభివర్ణించారు. నమక్కల్‌కు చెందిన పి. సుబ్బరాయన్ అణగారిన వర్గాలకు రిజర్వేషన్ హక్కుల సాధన కోసం అవిశ్రాంతంగా పోరాడారని గుర్తు చేశారు.

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికార డీఎంకే ఇప్పటికీ అమలు చేయలేకపోయిందని విజయ్ విమర్శించారు. ప్రతిపక్ష పార్టీ అన్నాడీఎంకే నేతలు కూడా తమ నాయకురాలు జయలలిత ఆదర్శాలను మరిచిపోయారని ఎద్దేవాచేశారు. పైకి 'అమ్మ' పేరును జపిస్తున్నప్పటికీ బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి రహస్యంగా చర్చలు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పటివరకు తమిళనాడుకు రాష్ట్రానికి చేసిన మేలు ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రధాన పోరు టీవీకేకు, డీఎంకేకు మధ్య జరగనుందన్నారు. కాగా తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది జరగనున్నాయి. ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కొత్తగా ఏర్పాటైన టీవీకేతో సహా ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటి నుంచే కసరత్తులు మొదలుపెట్టాయి.

# వాంగ్‌చుక్‌కు పాక్‌తో సంబంధాలు.. పక్కా ఆధారాలున్నాయి: డీజీపీ

**లేహ్:** లద్దాఖ్ పర్యావరణ ఉద్యమకారుడు, సామాజికవేత్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు నిన్న(సెప్టెంబర్ 26 శుక్రవారం) అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. లద్దాఖ్ రాజధాని లేహ్‌లో జరిగిన హింసాకాండలో నలుగురు మరణించగా, 70 మంది గాయపడ్డారు. యువతను రెచ్చగొట్టి హింసను ప్రేరేపించాడన్న కారణంతో జాతీయ భద్రతా చట్టం(ఎన్ఎస్ఏ) కింద డీజీపీ ఎస్.డి.సింగ్ జమ్వాల్ ఆధ్వర్యంలో సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆయన సొంత గ్రామంలో అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా.. సోనమ్ వాంగ్‌చుక్‌కు పాకిస్థాన్‌తో సంబంధాలున్నాయంటూ లద్దాఖ్ డీజీపీ ఎస్‌డీ సింగ్ జామ్వాల్ శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో సంచలన ప్రకటన చేశారు. పాక్‌తో




సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో తేలిందన్న డీజీపీ.. పొరుగు దేశం బంగ్లాదేశ్‌ను కూడా ఆయన సందర్శించినట్లు లద్దాఖ్ డీజీపీ వెల్లడించారు. ఓ పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారితో వాంగ్‌చుక్‌కు సంబంధాలున్నాయని పేర్కొన్న డీజీపీ.. తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయంటూ స్పష్టం చేశారు. పాక్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి కూడా వాంగ్‌చుక్ హాజరైనట్లు తేలిందన్నారు. కాగా, లద్దాఖ్‌లో అశాంతి, ఉద్రిక్తతలకు వాంగ్‌చుక్ కారణమంటూ కేంద్ర హోంశాఖ ఆరోపించిన సంగతి తెలిసిందే. అరబ్ వసంతం, నేపాల్ జెన్%–%జెడ్ ఉద్యమాల గురించి యువతకు నూరిపోస్తూ, వారిని రెచ్చగొట్టేలా ప్రకటనలు చేస్తూ హింసను ప్రేరేపిస్తున్నారని మండిపడింది. అయితే, కేంద్ర ప్రభుత్వం తనపై చేసిన ఆరోపణలను వాంగ్‌చుక్ ఖండించారు. హింస వెనుక తన ప్రమేయం లేదని తేల్చిచెప్పారు.

## పాలస్తీనాకు మద్దతు ఇవ్వడమంటే.. యూదులను చంపడమే: నెతన్యహూ

**న్యూయార్క్:** ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యహూ ప్రసంగిస్తున్న సమయంలో కొన్ని దేశాల ప్రతినిధులు వాకౌట్ చేశారు. ఈ ఘటన శుక్రవారం జరిగింది. కొన్ని



దేశాల ప్రతినిధులు మాత్రం నెతన్యహూ మాట్లాడుతున్న సమయంలో లేచి నిలబడి చప్పట్లు కొట్టారు. పాలస్తీనాకు ప్రత్యేక హోదా ఇవ్వాలని వాదిస్తున్న పశ్చిమ దేశాలను నెతన్యహూ తప్పుపట్టారు. యూదులను ఊచకోత కోసేందుకు పశ్చిమ దేశాలు ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. గాజాలో రెండేళ్లుగా దాడి చేస్తున్న ఇజ్రాయిల్‌ను ఆపేందుకు ప్రపంచ దేశాలు ప్రయత్నిస్తున్నాయి. అమెరికా కూడా తన వంతు ప్రయత్నంగా దౌత్యపరమైన చర్చల ద్వారా ఇజ్రాయిల్ దూకుడు అడ్డుకునే ప్రయత్నం చేసింది. కానీ ఆ ప్రయత్నాలు ఫలించడం లేదు. ఫ్రాన్స్, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా దేశాలకు చెందిన ప్రతినిధులు పాలస్తీనా స్టేట్‌కు ఆమోదం తెలిపారని, హమాస్ నేరాలను చూసి కూడా వాళ్లు మద్దతు ఇచ్చారని నెతన్యహూ ఆరోపించారు. పాలస్తీనాకు మద్దుతు ఇవ్వడం అంటే యూదుల్ని చంపడమే అని ఆయన అన్నారు. ఇజ్రాయిల్ దాడుల వల్ల గాజాలో గత రెండేళ్ల నుంచి 65 వేల మంది మరణించినట్లు తెలుస్తోంది.

## నేనేం వారాంతపు రాజకీయ నాయకుడిని కాదు విజయ్‌పై ఉదయనిధి స్టాలిన్ విమర్శలు

ఇంటర్నెట్‌డెస్క్: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమిళ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ వ్యవస్థాపకుడు విజయ్ ప్రతి శనివారం ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో తమిళనాడు



ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ విజయ్‌పై పరోక్ష విమర్శలు చేశారు. రాజకీయ నాయకుడిగా తన కార్యక్రమాలను వారంలో ఒక రోజుకు మాత్రమే పరిమితం చేయడానికి తానేమీ ఇతర నేతల్లా వారాంతపు రాజకీయ నాయకుడిని కాదన్నారు. "నేను శనివారాల్లో మాత్రమే బయటకు వచ్చే నాయకుడిని కాదు. ఆదివారాల్లో కూడా నేను ప్రయాణిస్తూనే ఉంటాను. అంతెందుకు ఈ రోజు ఏ రోజు అనేది కూడా నాకు తెలియదు" అని ఉదయనిధి పేర్కొన్నారు. తమిళనాడు భాజపా మాజీ అధ్యక్షుడు అన్నామలై సైతం విజయ్ ప్రచారశైలిని తప్పుబట్టారు. విజయ్ తెర వెనక నిలబడి మాట్లాడుతున్నారని.. ముందుగా ఆయన బయటకు రావాలన్నారు. రాజకీయ నాయకుడంటే వారాంతాల్లో మాత్రమే కాకుండా 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కానీ అందుకు విరుద్ధంగా విజయ్ కేవలం శని, ఆదివారాల్లోనే ప్రజలకు అందుబాటులోకి వస్తారన్నారు. తాము ఏడాది పొడవునా ప్రజల్లోనే ఉంటామన్నారు. కాబట్టి ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. టీవీకే నిజమైన రాజకీయ పార్టీగా ఉండాలనుకుంటే ఆ పార్టీ అధినేత, ఇతర నేతలు తమ వైఖరిని మార్చుకోక తప్పదన్నారు.

**బిహార్ మహిళల ఖాతాల్లోకి పదేసి వేలు**

పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకే శనివారాల్లో ప్రచారాలు నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నట్లు తమిళగ వెట్రి కళగం పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదిలాఉంటే.. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది జరగనున్నాయి. టీవీకేతో సహా ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటినుంచే కసరత్తు చేస్తున్నాయి. రాష్ట్రంలో విజయ్ అధికార డీఎంకేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. భాజపా పైనా విమర్శనాస్త్రాలను సంధిస్తున్నారు.

## ఇండియాలో స్వదేశీ 4జీ సేవలు




**న్యూఢిల్లీ :** ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్వదేశీ 4జీ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చింది. శనివారం ఒడిశాలోని ఝార్సుగూడలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. పూర్తి భారతీయ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ 'భారత్ టెలికాం స్టాక్' నెట్‌వర్క్‌ను జాతికి అంకితం చేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టం ద్వారా టెలికాం రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం దిశగా దేశం ఒక కీలక మైలురాయిని అధిగమించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, సుమారు రూ.37,000 కోట్ల వ్యయంతో, సౌరశక్తితో పనిచేసే 97,500 మొబైల్ 4జీ టవర్లను ప్రధాని మోదీ ప్రారంభించారు. దేశంలోని ప్రతి గ్రామానికి 4జీ సేవలు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన '100 శాతం 4జీ సాచురేషన్ ప్రాజెక్టు'కు కూడా ఆయన శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఒడిశాలోని 2,472 గ్రామాలతో సహా దేశవ్యాప్తంగా సరిహద్దు, మారుమూల, తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లోని 26,700కు పైగా గ్రామాలకు తొలిసారిగా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో సుమారు 2.2 కోట్ల మంది పౌరులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ రూపకల్పనలో బీఎస్ఎన్ఎల్‌తో పాటు దేశీయ టెక్ దిగ్గజాలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ–డాట్), తేజస్ నెట్‌వర్క్స్ లిమిటెడ్ కీలక పాత్ర పోషించాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా టీసీఎస్ డేటా సెంటర్ల ఏర్పాటు, నెట్‌వర్క్ నిర్వహణ వంటి బాధ్యతలను నిర్వర్తించగా, సీ–డాట్ కోర్ అప్లికేషన్‌ను, తేజస్ నెట్‌వర్క్స్ బేస్ స్టేషన్లు, రేడియో పరికరాలను అందించాయి. లక్షకు పైగా సైట్లలో ఈ స్వదేశీ పరికరాలను విజయవంతంగా నెలకొల్పారు. ఈ నెట్‌వర్క్ పూర్తిగా క్లౌడ్ ఆధారితమైనది కావడంతో, భవిష్యత్తులో సులభంగా 5జీకి అప్‌గ్రేడ్ చేసేందుకు వీలుంటుందని అధికారులు తెలిపారు. ఈ విజయంతో, సొంతంగా 4జీ, ఆపై టెక్నాలజీలను అభివృద్ధి చేసిన డెన్మార్క్, స్వీడన్, దక్షిణ కొరియా, చైనా వంటి అతికొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది. టెలికాం పరికరాల కోసం విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించి, జాతీయ భద్రతను బలోపేతం చేయడంలో ఇది కీలక ముందడుగు అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**గ్రామీణ భారత్‌కు డిజిటల్ వరం**

ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ సీఎండీ రాబర్ట్ జె. రవి మాట్లాడుతూ, "ఇది జాతి గర్వించదగ్గ చారిత్రాత్మక విజయం. టీసీఎస్, తేజస్ నెట్‌వర్క్స్, సీ–డాట్ భాగస్వామ్యంతో నిర్మించిన మా స్వదేశీ 4జీ నెట్‌వర్క్, ఆత్మనిర్భర్ భారత్ నినాదానికి నిలువుటద్దం" అని అన్నారు. టీసీఎస్ సలహాదారు, తేజస్ నెట్‌వర్క్స్ ఛైర్మన్ ఎన్. గణపతి సుబ్రమణియం మాట్లాడుతూ, "సొంతంగా టెలికాం టెక్నాలజీని అభివృద్ధి చేసిన అతికొద్ది దేశాల సరసన భారత్‌ను నిలబెట్టడం మాకు గర్వకారణం. బీఎస్ఎన్ఎల్‌లో ఈ నెట్‌వర్క్‌ను విజయవంతంగా వ్యవస్థీకృతం చేయడం దేశంలోని ప్రతి మూలకు శక్తివంతమైన డేటా, వాయిస్ నెట్‌వర్క్‌ను తీసుకెళ్లడంలో చరిత్రాత్మకమైనది" అని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విద్య, స్మార్ట్ వ్యవసాయ పద్ధతులు, 24 గంటల టెలిమెడిసిన్ వంటి సేవలు అందుబాటులోకి రావడానికి ఈ నెట్‌వర్క్ దోహదపడుతుంది. ప్రధాని మోదీ కలలు కన్న 'డిజిటల్ ఇండియా' లక్ష్య సాధనలో ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ ఒక మైలురాయిగా నిలిచిపోతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు

## రాజ్యసభకు కేజ్రీవాల్?



**న్యూఢిల్లీ:** ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ పంజాబ్ నుంచి రాజ్యసభకు పోటీలో ఉంటారని మళ్లీ ఊహాగానాలు మొదలయ్యాయి. ఆప్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉండి, ఇటీవలి ఉప ఎన్నికలో లుథియానా వెస్ట్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో గెలుపొందిన అరోరా స్థానంలో కేజ్రీవాల్ పోటీలో ఉంటారన్న చర్చ జరుగుతోంది. అయితే, రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో ఈ అంశం తెరపైకి వచ్చింది. ఖాళీగా ఉన్న రాజ్యసభ స్థానాలకు అక్టోబర్ 24న ఓటింగ్ కాగా, నామినేషన్ల దాఖలుకు అక్టోబర్ 13 ఆఖరు తేదీ. రాజ్యసభకు వెళితే జాతీయ అంశాలపై ఎన్డీయేను ఢీకొట్టడంతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ప్రభావితం చేయగలరన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆప్(%ూూూ%)నకు భారీ షాక్ తగిలిన విషయం తెలిసిందే. ఆ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా అగ్రనేతలు మనీశ్ సిసోదియా, సత్యేందర్ జైన్ ఓడిపోయారు. ఢిల్లీ అసెంబ్లీ స్థానంలో కేజ్రీవాల్ మూడు వేల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ విజయం సాధించారు.

## దేశంలో చొరబడేందుకు ఉగ్రవాదులు కాచుకుకూర్చున్నరు

అంతర్జాతీయ సరిహద్దును దాటుకొని దేశంలోకి చొరబడేందుకు పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చేస్తున్న ప్రయత్నాలను భారత సైన్యం ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. అయినా ఉగ్రవాదులు తమ ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నారు. తాజాగా నియంత్రణ రేఖ వెంబడి లాంచ్ ప్యాడ్స్ దగ్గర ఉగ్రమూకలు కాపు కాస్తున్నాయని బీఎస్ఎఫ్ ఐజీ అశోక్ యాదవ్ తెలిపారు. కశ్మీర్ లోయలోకి చొరబడేందుకు ఉగ్రమూకలు నియంత్రణ రేఖ వెంబడి కాపు కాస్తున్నాయని నిఘా వర్గాల నుంచి సమాచారం అందినట్లు ఆయన వెల్లడించారు. ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని, చొరబాటుయత్నాలను భగ్నం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. శీతాకాలం ప్రారంభానికి ముందు ఉగ్రముఠాలు కశ్మీర్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తుంటాయని అన్నారు. బాందిపొరా, కుప్వారా సెక్టార్లలోని ఎల్ఓసీ మీదుగా ఉన్న లాంచ్ ప్యాడ్‌లలో ఉగ్రవాదుల ఉనికి ఉన్నట్లు గుర్తించామని అశోక్ యాదవ్ తెలిపారు. ఉగ్రవాదులు కశ్మీర్‌లోకి చొరబడడానికి తగిన సమయం కోసం వేచి చూస్తున్నారని, అయితే వారి చొరబాటు యత్నాన్ని భగ్నం చేయడానికి జమ్ముకశ్మీర్‌లో బీఎస్ఎఫ్, సైన్యం అలర్ట్‌గా ఉన్నాయని చెప్పారు.



## జై హనుమాన్ కోసం నిరీక్షణ తప్పదు

రేపు జనవరి నెలతో హనుమాన్ వచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోతాయి. హీరో తేజ సజ్జ నుంచి మిరాయ్ వచ్చింది కానీ దర్శకుడు ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో మరో సినిమా ఇప్పటిదాకా మొదలుకాలేదు. నందమూరి మోక్షజ్ఞ డెబ్యూ మూవీ అన్నీ ఓకే అనుకున్నాక ఆగిపోవడం ఊహించని ట్విస్టు. ఒకవేళ అనుకున్నట్టే సవ్యంగా జరిగి ఉంటే ఇప్పటికో పాతిక శాతం పూర్తయ్యేది. రణ్వీర్ సింగ్ తో బాలీవుడ్ సినిమా సైతం ఫోటో షూట్ తర్వాత క్యాన్సిల్ కావడం ఇంకో పరిణామం. ఇన్ని హెచ్చుతగ్గుల మధ్యలోనూ ప్రశాంత్ వర్మ తన నిర్మాణ పర్యవేక్షణలో మహా కాళీ, అధీర అనే రెండు సూపర్ హీరో మూవీస్ తీస్తున్నాడు. ఇక ప్రశాంత్ వర్మ భుజాల మీద ఉన్న అతి పెద్ద బాధ్యత జై హనుమాన్. ప్రకటించి నెలలు గడిచిపోతున్నప్పటికీ ఇంకా సెట్స్ పైకి వెళ్ళకపోవడంతో ఫ్యాన్స్ అనుమానపడిన సందర్భాలు లేకపోలేదు. కాంతార చాప్టర్ 1 ప్రమోషన్లలో హీరో రిషబ్ శెట్టి దానికి క్లారిటీ ఇచ్చాడు. కాంతార మీద పూర్తి దృష్టి పెట్టడం వల్ల పారలల్ గా జై హనుమాన్ చేసే అవకాశం లేకపోయిందని, స్క్రిప్ట్ చెప్పినప్పుడు తాను స్పెల్ బౌండ్ అయ్యానని, ఎప్పుడెప్పుడు మొదలుపెట్టాలని ఎదురు చూస్తున్నానని అన్నాడు. అంటే ఇంకో నెల రెండు నెలల్లో స్టార్ట్ కావొచ్చు. అయితే జై హనుమాన్ కోసం కాస్త ఎక్కువ నిరీక్షణ తప్పేలా లేదు. ఎందుకంటే అక్టోబర్ లేదా నవంబర్ లో జై హనుమాన్ చిత్రీకరణ మొదలైనా పూర్తయ్యేనాటికి కనీసం ఏడాది పడుతుంది. ఆపై పోస్ట్ ప్రొడక్షన్లు, విఎఫ్ఎక్స్ లు, మార్కెటింగ్, ప్రమోషన్లు వగైరాలు ఎక్కువ సమయం డిమాండ్ చేస్తాయి. అంటే 2027 సంక్రాంతికి కూడా డౌటే. పైగా రిషబ్ శెట్టి కేవలం జై హనుమాన్ కు మాత్రమే కమిట్ మెంట్ ఇవ్వలేదు.



## అమీషా పటేల్ సంచలన స్టేట్‌మెంట్!

ఒకప్పటి స్టార్ హీరోయిన్ అమీషా పటేల్50 ఏళ్లు వచ్చినప్పటికీ బ్యాచ్‌లర్ లైఫ్ లీడ్ చేస్తోంది. పెళ్లి చేసుకోకుండా వరుస చిత్రాల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది.ఎంత బిజీగా ఉన్నప్పటికీ పలు ఇంటర్వ్యూలో పాల్గొంటూ వార్తల్లో నిలుస్తోంది. ఈక్రమంలో.. గత కొద్ది కాలంగా ఈ అమ్మడు పెళ్లి చేసుకోబోతుందని వార్తలు వస్తున్నాయి. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అమీషా పటేల్ ఓ హీరోపై షాకింగ్ కామెంట్స్ చేసింది. "హాలీవుడ్ సూపర్ స్టార్ టామ్ క్రూజ్ అంటే నాకు పిచ్చి. ఎవరైనా అతనితో పాడ్‌కాస్ట్ చేయగలిగితే.. దయచేసి నన్ను కూడా పిలవండి. నా చిన్నప్పటి నుంచి నాకు టామ్ క్రూజ్ అంటే చాలా ఇష్టం. నా ఫైల్స్‌లో కూడా అతని ఫొటో ఉండేది. నా గదిలో ఉన్న ఏకైక పోస్టర్ అతనిదే. టామ్ క్రూజ్ ఎప్పటికీ నా ఫస్ట్ క్రష్. నేను అతని కోసం ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఏకంగా అతనితో ఒక రాత్రి గడపడానికి కూడా వెనకాడను. ఒకవేళ నాకు అవకాశం వస్తే పెళ్లి కూడా చేసుకుంటాను. అతనికి అంత పెద్ద అభిమానిని నేను ఎందుకో కారణం తెలియదు. కానీ ఆయన అంటే పడిచచ్చిపోతాను" అని అందరికీ షాకిచ్చింది. ప్రజెంట్ ఇందుకు సంబంధించిన కామెంట్స్ సోషల్ మీడియాలో దుమారం రేపుతున్నాయి. ఈ అమ్మడు అంత ఓపెన్ కావడంతో అంతా షాక్ అవుతూ పలు రకాలుగా స్పందిస్తున్నారు.

## బికిని ఫొటోలపై సాయి పల్లవి క్లారిటీ



పద్ధతైన పాత్రలు, అద్భుతమైన డ్యాన్సులు, క్లాసీ లుక్ వీటి గురించి మాట్లాడుకోగానే మొదట గుర్తుకు వచ్చేది హీరోయిన్ సాయి పల్లవి. సాంప్రదాయ లుక్‌లో కనిపిస్తూ కోట్లాది మంది ఫ్యాన్స్‌ను తన సొంతం చేసుకున్న ఈ బ్యూటీకి సంబంధించి లేటెస్ట్‌గా బికిని ఫొటోలు వైరల్ అయ్యాయి. తన సోదరితో విదేశాలకు వెకేషన్‌కు వెళ్ళిన ఈ మలయాళ ముద్దుగుమ్మ.. బికినీ ధరించినట్లు కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ హాట్ టాపిక్‌గా మారాయి. ఇక ఈ ఫోటో చూసిన ఆమె అభిమానులు.. తలలు పట్టుకుంటున్నారు. ఇవి నిజమైన ఫొటోలు కాకపోవచ్చు, ఎఐ ద్వారా క్రియేట్ చేసినవి కావచ్చు అంటూ భిన్న అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. తాజాగా వీటిపై ఇన్‌డైరెక్ట్‌గా క్లారిటీ ఇస్తూ సాయి పల్లవి ఓ పోస్ట్ పెట్టింది. ట్రిప్‌కు సంబంధించిన పూర్తి వీడియోను షేర్ చేస్తూ.. 'పైన కనిపిస్తున్నవన్నీ నిజంగా తీసిన ఫొటోలు.. ఏఐ ఫొటోలు కాదు' అనే క్యాప్షన్ ఇచ్చింది. దీంతో.. ఆమె షేర్ చేసిన వీడియోలో బికిని ఫొటోలు లేకపోవడంతో.. బికిని ఫొటోలు ఏఐవి.. ఇప్పుడు తను షేర్ చేసినవి నిజమైనవి అంటూ క్లారిటీ ఇచ్చింది. దీంతో ఆమె బికిని ధరించలేదు అని క్లారిటీ రావడంతో ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు.

# అతడి వల్లే ఇది సాధ్యమైంది: సెహ్వాగ్ ప్రశంసలు

టీమిండియా యువ ఆటగాడు, హైదరాబాదీ స్టార్ తిలక్ వర్మపై భారత మాజీ ఓపెనర్ వీరేందర్ సెహ్వాగ్ ప్రశంసలు కురిపించాడు. శ్రీలంకతో మ్యాచ్‌లో ఈ యువ బ్యాటర్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడని కొనియాడాడు. తిలక్ వర్మ వల్లే టీమిండియా భారీ స్కోరు చేసిందని పేర్కొన్నాడు. అదే విధంగా.. సంజూ శాంసన్ ఆట తీరును కూడా సెహ్వాగ్ ఈ సందర్భంగా ప్రశంసించాడు. ఆసియా కప్-2025 టోర్నమెంట్లో ఇప్పటికే ఫైనల్ చేరిన టీమిండియా.. సూపర్-4లో చివరిగా నామమాత్రపు మ్యాచ్‌లో శ్రీలంకతో తలపడింది. దుబాయ్ వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది.



**అభిషేక్‌తో పాటు ఆ ఇద్దరు**

ఓపెనర్ అభిషేక్ శర్మ తనదైన శైలిలో విధ్వంసకర ఇన్నింగ్స్ (31 బంతుల్లో 61) ఆడగా.. మరో ఓపెనర్ శుబ్‌మన్ గిల్ (4) విఫలమయ్యాడు. వన్‌డౌన్‌లో వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (12), ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా (2) కూడా పూర్తిగా నిరాశపరిచారు. అయితే, నాలుగో నంబర్ బ్యాటర్.. తిలక్ వర్మ, ఐదో స్థానంలో వచ్చిన సంజూ శాంసన్ బ్యాట్ ఝులిపించి ఇన్నింగ్స్ చక్కదిద్దారు. తిలక్ 34 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్సర్ బాది 49 పరుగులతో అజేయంగా నిలవగా.. వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ 23 బంతుల్లో 39 పరుగులు చేశాడు. ఆఖర్లో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ (15 బంతుల్లో 21 నాటౌట్) మెరుపులు మెరిపించాడు.

**తిలక్ వర్మ వల్లే ఇలా..**

ఈ నేపథ్యంలో వీరేందర్ సెహ్వాగ్ తిలక్ వర్మ ప్రదర్శనపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌తో మాట్లాడుతూ.. "అభిషేక్ శర్మ కాకుండా.. ఇంకా ఎవరైనా రాణించాలని, పరుగులు రాబట్టాలని టోర్నీ ఆరంభం నుంచి ఎదురుచూస్తూనే ఉన్నాం. ఈరోజు తిలక్ వర్మ.. సంజూ శాంసన్ ఆ పని చేశారు. వారిద్దరు భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోవచ్చు. కానీ ఇద్దరూ అద్భుతమైన, జట్టుకు అవసరమైన ఇన్నింగ్స్ ఆడారు. వీరిద్దరి వల్లే టీమిండియా 200 పరుగుల మార్కు అందుకుంది.

ముఖ్యంగా తిలక్ వర్మ ఆఖరి వరకు అజేయంగా ఉండటం కలిసి వచ్చింది. ఇలా ఓ బ్యాటర్ ఇన్నింగ్స్ ఆసాంతం నాటౌట్‌గా ఉన్నాడంటే.. అతడు తప్పక భారీ స్కోరు చేయగలడనే నమ్మకం వస్తుంది.

**ఫైనల్‌కు ముందు ఫామ్‌లో ఉండటం సానుకూలాంశం**

ఫైనల్‌కు ముందు తిలక్ వర్మ, సంజూ శాంసన్ ఇలా బ్యాట్ ఝులిపించడం సానుకూలాంశం. వీరిద్దరి వల్ల టైటిల్ పోరులో భారత జట్టుకు తప్పక ప్రయోజనం చేకూరుతుంది" అని సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. కాగా 203 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక.. టీమిండియా మాదిరే ఐదు వికెట్లు కోల్పోయి సరిగ్గా 202 పరుగులు చేసింది. ఫలితంగా మ్యాచ్ టై కాగా సూపర్ ఓవర్లో భారత్ విజయఢంకా మోగించింది. ఇదిలా ఉంటే.. హైదరాబాదీ స్టార్ తిలక్ వర్మ ఆసియా కప్ తాజా ఎడిషన్‌లో లెఫ్టాండర్ బ్యాటర్ తిలక్ వర్మ ఐదు ఇన్నింగ్స్ ఆడి 144 పరుగులు చేశాడు. మరోవైపు.. సంజూ మూడు ఇన్నింగ్స్‌లో 108 పరుగులు రాబట్టాడు. ఇక ఆదివారం నాటి ఆసియా కప్ ఫైనల్లో టీమిండియా.. దాయాది పాకిస్తాన్‌తో తలపడనున్న విషయం తెలిసిందే.

## చేతులు లేని ఆర్చర్.. 18 ఏళ్లకే ప్రపంచ చాంపియన్.. శీతల్ దేవికి గోల్డ్ మెడల్

వాంగ్‌జు: ఆర్చరీలో శీతల్ దేవి ప్రపంచ చాంపియన్‌గా నిలిచింది. 18 ఏళ్ల ఆ భారతీయ క్రీడాకారిణి.. పారా ప్రపంచ ఆర్చరీ పోటీల్లో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నది. రెండు చేతులు లేని శీతల్.. తన కాళ్లతోనే బాణాన్ని వదిలి .. ప్రపంచ క్రీడల్లో పతకాన్ని చేజిక్కించుకున్నది. టర్కీకి చెందిన వరల్డ్ నెంబర్ వన్ క్రీడాకారిణి జోజ్నర్ క్యూర్ గిర్డీపై 146-143 పాయింట్లతో విజయం సాధించింది. మహిళల కాంపౌండ్ వ్యక్తిగత కేటగిరీలో శీతల్ దేవి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకున్నది. పారా వరల్డ్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో శీతల్ దేవి ఒక్కరే చేతులు లేని క్రీడాకారిణి. ఆ దివ్యాంగ క్రీడాకారిణి .. గ్వాంగ్‌జులో అందర్నీ స్టన్ చేసింది. తన పాదం, గదవతో .. శీతల్ తన బాణాన్ని షూట్ చేస్తుంది. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో మూడోసారి శీతల్ దేవి మెడల్‌ను గెలుచుకున్నది. మిక్స్‌డ్ టీమ్ బ్రాంజ్ కాంపౌండ్ ఈవెంట్‌లో తోమన్ కుమార్‌తో కలిసి పతకాన్ని సాధించింది.



# స్పోర్ట్స్

## భవిష్యత్ ఆశాకిరణం.. అతడిని బెంచ్‌కే పరిమితం చేయండి



టీమిండియా చేతిలో రెండుసార్లు ఓడిపోయినప్పటికీ పాకిస్తాన్ ఎట్టకేలకు ఆసియా కప్-2025 టోర్నమెంట్ ఫైనల్‌కు చేరుకుది. సూపర్-4లో బంగ్లాదేశ్, శ్రీలంక జట్లపై విజయం సాధించడం ద్వారా టైటిల్ పోరుకు అర్హత సాధించింది. మరోవైపు.. భారత్ లీగ్, సూపర్-4 దశలో పరాజయమన్నదే లేకుండా ఫైనల్లో పాక్‌తో తలపడేందుకు సిద్ధమైంది. అయితే, ఈ టోర్నీలో పాకిస్తాన్ బౌలింగ్ పరంగా ఫర్వాలేదనిపించినా.. బ్యాటింగ్‌లో మాత్రం తడబడుతోంది. ముఖ్యంగా భారీ అంచనాలతో బరిలోకి దిగిన యువ ఓపెనర్ సయీమ్ ఆయుబ్ దారుణంగా విఫలమవుతున్నాడు. ఒమన్‌తో మ్యాచ్‌లో గోల్డెన్ డకౌట్ అయిన సయీమ్ ఆయుబ్.. టీమిండియా, యూఏఈతో మ్యాచ్‌లలోనూ పరుగుల ఖాతా తెరవకుండానే నిష్క్రమించాడు. ఇలా హ్యాట్రిక్ డకౌట్లతో విమర్శల పాలైన ఈ ఎడమచేతి వాటం బ్యాటర్.. సూపర్-4లో భాగంగా భారత్‌తో మ్యాచ్‌లో 21 పరుగులు చేయగలిగాడు. ఆ తర్వాత శ్రీలంకతో మ్యాచ్‌లో రెండు పరుగులు చేయగలిగిన సయీమ్.. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో మరోసారి డకౌట్ అయ్యాడు. బ్యాటింగ్ పరంగా విఫలమైనా పార్ట్ టైమ్ స్పిన్నర్‌గా ఏడు వికెట్లు తీయగలిగాడు.

**భవిష్యత్ ఆశాకిరణం**

ఈ నేపథ్యంలో పాకిస్తాన్ మాజీ క్రికెటర్ వకార్ యూనిస్ సయీమ్ ఆయుబ్‌ను ఉద్దేశించి ఘాటు విమర్శలు చేశాడు. "అతడు రెండోసారి డకౌట్ అయినపుడే.. బెంచ్‌కే పరిమితం చేయాలని చెప్పాను. దానర్థం అతడిలో ప్రతిభ లేదని కాదు. అతడు టాలెంటెడ్ ప్లేయర్. పాకిస్తాన్ క్రికెట్ భవిష్యత్ ఆశాకిరణం. కానీ కొన్నిసార్లు అనుకున్న ఫలితాలు రావు. ఆ క్రమంలో రోజురోజుకీ మరింత దిగజారితే ఆత్మవిశ్వాసం దెబ్బతింటుంది. ఆయుబ్ విషయంలో ఇదే జరిగింది. అతడి బాడీ లాంగ్వేజ్ పూర్తిగా వీక్‌గా అనిపిస్తోంది.

ఇలాంటపుడు బెంచ్‌కే పరిమితం చేయాలి

బౌలింగ్ చేస్తున్నాడు కాబట్టి అతడిని తుదిజట్టులోకి తీసుకుంటున్నారు. కానీ అతడు బౌలింగ్ కోసం కాదు.. బ్యాటింగ్ కోసం జట్టులో ఉంటున్నాడు. అతడు పరుగులు చేస్తున్నాడా లేదా అనేది ముఖ్యం. ప్రస్తుత పరిస్థితుల్లో మాత్రం అది జరగడం లేదు. అతడిని బెంచ్‌కే పరిమితం చేయాల్సి ఉంటుంది" అని వకార్ యూనిస్ పేర్కొన్నాడు. కాగా భారత్- పాకిస్తాన్ ఆసియా కప్-2025 ఫైనల్లో ఆదివారం తలపడనున్నాయి. ఇందుకు వేదిక దుబాయ్.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.